


వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 11, ఫిబ్రవరి 2026 16 పేజీలు

# నేడే పోలింగ్

## సర్వం సిద్ధం చేసిన అధికారులు




2 లో..

**హన్మకొండ బ్యూరో, ఫిబ్రవరి 10(ప్రభాతవార్త) :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో పురపాలక ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. జిల్లాలోని పరకాల, నర్సంపేట, వరదన్నపేట పురపాలక సంఘంలోని అన్ని వార్డులకు బుధవారం పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు హనుమకొండ, వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం పరకాల లోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ కోసం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద పోలింగ్ మెటీరియల్ తీసుకొని సరి చూసుకుంటున్న ఎన్నికల సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఎంతమంది పిఓలు, ఏపీవోలు ఓపివోలు, మైక్రో అబ్జర్వర్లు హాజరు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపునకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ సంబంధించిన ఏర్పాట్లను గురించి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, పరకాల మున్సిపల్ కమిషనర్





2 లో..

# ప్రభుత్వ స్థలం రాసుకుంటే నీదైతదా..

- పక్కా ప్రభుత్వ స్థలం దానిపై హక్కు ఎవరిది
- కోట్ల సంపాదన కోసం రియల్టర్ అడ్డదారులు
- లీడర్లు,పోలీసుల సహకారం తో గుడిసెలు నెలమట్టం
- దిక్కుమొక్కులేని వారితో పేపర్ల పై సంతకాలు, విడియోలు
- పైసల ఆశా చూపి ప్రలోభాలకు గురి చేసిన రియల్టర్
- రాత్రి అయితే లీడర్లు,పోలీస్ లతో ధావతులు

వరంగల్ సిటి ఫిబ్రవరి10 ప్రభాతవార్త
బంధువులే రాబందులు అయినట్టు గా పేదలకు అండగా ఉండే గుడిసె లీడర్లు,పోలీసులు ఏకమై రియల్టర్ తో చేతులు కలిపి పేదలకు అన్యాయం చేశారు.రియల్టర్ కోట్ల సంపాదనే ధ్యేయంగా వెంచర్ కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రభుత్వ స్థలం లో జీవిస్తున్న పేద బతుకుల పై తన ప్రతాపం




# జాతర విజయంలో పోలీసుల కృషి అమూల్యం

- "బడాఖానా"తో ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ కృతజ్ఞతలు
- మేడారం జాతరను విజయవంతం చేయడం నా కెరీర్‌లో గర్వకారణమన్న ఎస్పీ
- పోలీసు కుటుంబం చూపిన అంకితభావం ఎప్పటికీ మర్చిపోలేనిదని అభినందన
- ప్రతి పోలీసు సిబ్బంది కష్టంతోనే భక్తులకు సురక్షిత జాతర



2 లో..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త
మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరను శాంతియుతంగా, ఘనంగా నిర్వహించడంలో జిల్లా పోలీసు బలగం చేసిన సేవలు వెలకట్టలేనివని ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ అన్నారు. జాతర విజయోత్సవంలో భాగంగా జిల్లా పోలీసు బలగానికి బడాఖానా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతర నిర్వహించే

2 లో..

# ఓటరు చేతిలో అభ్యర్థుల భవిత

- మెజారిటి స్థానాలు కైవసానికి పోటా పోటీ...
- ఒకరికి మించి ఒకరు డబ్బులు పంపిణి....
- ఎరులై పారిన మద్యం...

హన్మకొండ బ్యూరో, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త)
ఉమ్మడి వరంగల్ జిల్లాలో నేడు జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అభ్యర్థుల భవితవ్యం ఓటరు చేతిలో ఉంది. ఓటర్ పోలింగ్ బూత్ వరకు పోయి ఎవరికీ ఓటు వేస్తారు అని సందేహాలు అభ్యర్థుల్లో కోకోనలుగా ఉన్నాయి. మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవడానికి జిల్లాలో త్రిముఖ పోటీ నెల కొంది. కాంగ్రెస్ తోపాటు టిఆర్ఎస్ మధ్య పోటీ ఉంటుందని భావించిన నేపథ్యంలో అనుహ్యా ంగా బిజెపి పోటీ లో నిలబడి అందరిని అచర్యాన్ని గురు చేసింది . మొదట బిజెపి అన్ని

# నేడు పోలింగ్

మొదటి పేజీ తరువాయి..

అంజయ్య లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ప్రొజెక్టర్ స్క్రీన్ పెట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డు స్థానాలకు 44 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ సామగ్రితో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బస్సులలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్, టిపిఓ సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం రాసుకుంటే నీదైతదా..

మొదటి పేజీ తరువాయి..

చూపించారు.గుడిసెలకు అండగా నిలబడ్డా లీడర్ల తో వక్క ప్లాన్ చేసి పేదలు ఉంటున్న గుడిసెలను నేలమట్టం చేశారు. అంగబలం ఆర్థిక బలంతో రియల్టర్ పేదల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ రాయబారుల తో రాజీలు లేదా లడాయి కి పూనుకున్నాడు.ఏ దిక్కు మొక్కు లేనోళ్ళతో పేపర్ల పై సంతకాలు,విడియోలు తీసుకుంటే ప్రభుత్వ స్థలం సొంతమైతదా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.సంతకాలు పెట్టడానికి వారేమైనా ఆ భూముల కు పట్టాదారులు,లేదా హక్కుదారుల అని ప్రశ్నిస్తున్నారు.రియల్టర్ మోసపూరితమైన ఆశాలు చూపించి ప్రలోభాలకు గురి చేయడం తో గుడిసె వాసుల బతుకులు అగమ్యగోచరంగా మారాయి.రియల్టర్ మాత్రం ప్రభుత్వ స్థలం ఆక్రమణకు సహకరించిన పెద్దలకు,పోలీసులకు రాత్రి అయితే వెంచర్ లో ధావతులు ఇస్తు తెగ సంబరపడి పోతున్నాడు. ఇలా ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అవుతున్న సంబంధిత శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం పై నగర ప్రజలు మండిపడుతున్నారు.

### గుడిసెలు నెలమట్టం

మొగిలిచర్ల శివారు ప్రాంతాల్లో ఉన్న కోట మైసమ్మ దేవాలయం దగ్గర 2011 సంవత్సరం లో గ్రామ పంచాయతీ గా ఉన్నప్పుడే ప్రభుత్వ స్థలం లో ఎంసిపిఐ ఆధ్వర్యం లో పేదలు గుడిసెలు వేసుకొని పోగుల ఆగయ్య నగర్ గా నామకరణం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. గుడిసెల వెనుక వెలసిన వెంచర్ తో మా జీవితాలు ఆగమైనాయని పేదలు ఆవేదన చెందుతున్నారు. వెంచర్ యజమాని మాపై కక్ష్య కట్టి లీడర్ లను తన వైపు తిప్పుకొని మా 15ఏండ్ల కళా ను ఒక్క సారిగా కుప్ప కూల్చాడని వాపోతున్నారు.వెంచర్ కు అడ్డుగా మా గుడిసెలు ఉండడం మా తప్పు, దానితో రియల్టర్ కు మింగుడు పడక మా జాగాలను ఏలా చేసైనా లాక్కుని మమ్ముల్ని వెళ్ళగొట్టే ప్రయత్నానికి పూనుకున్నాడని తెలిపారు.రాత్రికి రాత్రి గుడుసెలు నెలమట్టం చేసి కొందరు పెద్దలు, పోలీస్ అధికారులతో కలిసి సెంటిమెంట్ కు తెర లేపారు.

### పట్టాదారుల లేదా హక్కు దారుల

మొగిలిచర్ల కోట మైసమ్మ దేవాలయం ప్రాంతంలో రోడ్డు ప్రక్కన వెలసిన గుడిసెలు ముమ్మాటికి ప్రభుత్వ స్థలం.అక్కడ వెలసిన గుడిసెలను అన్యాయం గా, బలవంతంగా కూల్చి వేయడం జరిగిందని పలువురు అంటున్నారు. ప్రభుత్వ స్థలం లో కేవలం నిల్వ నీడ కోసం గుడిసెలు వేసుకున్నం,తప్ప వారి సొంత భూములు కావాని అక్కడ నివసించే గుడిసె వాసులే చెప్పుతున్నారు. కాని రియల్టర్ తన లాభార్జన కోసం,వెంచర్ కు అడ్డుగా ఉన్న గుడిసెలు తొలగించే ప్లాన్ చేశాడు.పైసలు తీసుకొండి లేకుంటే మున్సిపల్ అధికారులు,రెవెన్యూ అధికారులు, పోలీస్ లు వచ్చి కూల్చివేస్తే ఎటు కాకుండా పోతారని కొంతమంది పెద్దలు, ప్రభుత్వ అధికారులు భయభ్రాంతులకు గురి చేసి బాధాలు పెట్టడం ఒక ఎత్తు.ఒక్కొక్క గుడిసె కు లక్షల చొప్పున రేట్ చెప్పి ప్రలోభాలకు గురి చేసి కొంత మంది కి మొండి చేయి చూపుడు కొస మెరుపు.అయిన సంతకాలు,పోన్ లో విడియో లు తీసుకున్నంత మాత్రాన ఆ భూమి సొంతం కాదని పలువురి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.వారు ఏమైనా ఆ భూముల కు పట్టాదారుల లేదా హక్కుదారుల అని ప్రశ్నిస్తున్నారు.అలాగే ప్రభుత్వ స్థలం కబ్జాకు, ఆక్రమణకు గురౌతున్న సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం తో నగరం ప్రజలు మండిపడుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ స్థలం విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు,ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## జాతర విజయంలో పోలీసుల కృషి అమూల్యం

మొదటి పేజీ తరువాయి..

బాధ్యత దక్కడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. హోంగార్డ్స్ స్థాయి నుంచి ఎస్పీ స్థాయి వరకు ప్రతి అధికారి, సిబ్బంది అంకితభావంతో పని చేసి జాతరను విజయవంతం చేశారని ప్రశంసించారు. ముఖ్యంగా మేడారం విధుల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బెటాలియన్ పోలీసు బలగం సేవలు అమూల్యమని పేర్కొన్నారు. వివిధ జోన్లు, సెక్టార్లలో విధులు నిర్వహించిన ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.బడాఖానా అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పలువురు పోలీసు సిబ్బంది నృత్యాలు, పాటలు ప్రదర్శించి అలరించారు. అనంతరం ఎస్పీతో కలిసి పోలీసులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, ఏఎస్పీ ఏటూరునాగారం మనన్ బట్, డీఎస్పీ ములుగు రవీందర్, జిల్లా వ్యాప్తంగా ఉన్న సీఐలు, ఎస్ఐలు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు చేతిలో అభ్యర్థుల భవిత...

మొదటి పేజీ తరువాయి..

మున్సిపాలిటీలలో అన్ని స్థానాలకు పోటీలో ఉంటుందా అని అనుమానం ఉన్నప్పటికీ తీరా నామినేషన్ సమయానికి ప్రతి స్థానంలో బిజెపి పోటీ చేయడం జరిగింది. దీంతో ప్రతి మున్సిపాలిటీలో త్రిముఖ పోటీ నెలకొంది. దీనికి తోడు టిఆర్ఎస్ కేటీఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో కేటర్ సుడిగాలి పర్యటన చేసి ఆయన ప్రసంగాలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశాడు. అప్పటికే కాంగ్రెస్ అధికారంలో ఉండి కాంగ్రెస్ గెలిపిస్తే మున్సిపాలిటీ బాగుపడు తుందని ఓటరు భావించినప్పటికీ బిజెపి తో రేపు జరిగే ఓటింగ్ లో గెలుపు ఓటములు అభ్యర్థుల్లో భయాలను తెప్పిస్తున్నాయి. త్రిముఖ పోటీ వల్ల పార్టీలు మందు విందులు ఏర్పాటు చేయడమే కాకుండా డబ్బు అధిక మొత్తంలో ఓటర్లు ను ప్రలోభ పెట్టడానికి ప్రయత్నం చేశారు. ఒక సందర్భంలో బిజెపి టిఆర్ఎస్ కలిసి పనిచేస్తుందని కాంగ్రెస్ విమర్శలు చేస్తూ వచ్చింది. కాంగ్రెస్ ఒంటరిగా పోటీలో ఉండి అధిక స్థానాలు కైవసం చేసుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు.



# కోడ్ ఉన్నా.. ఆగని బెల్ట్ జోరు!

ములుగు ప్రభాతవార్త :

ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ములుగు జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందా..? లేదా..? అనే అనుమానం ప్రజల్లో కలుగుతుంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా బెల్టు షాపుల నిర్వాహకులు యథేచ్ఛగా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. అన్ని విషయల్లో కోడ్ ను అమలు చేస్తున్న అధికారులు మద్యం విషయంలో మీనమేషాలు లెక్కిస్తూ ఉన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా భాగంగా జిల్లాలో ఇంతవరకు సిండికేట్ లేకపోవడం అమానుషం. కోడ్ నిరంతరం నిఘా ఉన్నప్పటికీ ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు ఎన్నికల డ్యూటీలో పొద్దుమాపు గస్తీ కాస్తున్నా ఇంత ఈజీగా బెల్ట్ షాపుల మద్యం అమ్మకాలు ఎలా అవుతుంది? 247 బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు ఎలా జరుగుతున్నాయని ప్రజలు, మహిళలు ప్రశ్నిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో దాదాపు ప్రతి కిరాణా షాపు ఒక్క బెల్ట్ షాపుగా మారి ఎమ్మార్పీ ధరలకు మార్కెట్లో దొరకాల్సిన మద్యాన్ని పగలు రూ.40, రాత్రుళ్ల రూ.70 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నా ఎవరూ నోరు మెదపకుండా చోద్యం చూస్తూ ఉండిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అదేవిధంగా బెల్టు షాప్ లతో లోకల్ పోలీస్ శాఖ వాళ్ళు కుమ్మకు అయినట్టు తెలిసిన షాప్ వాళ్ళను నామమాత్రపు తనిఖీలు చేయడం, చూసి చూడనట్టు ఫార్మాలిటీకి పోయి రావడం జరుగుతుందని ప్రాంతీయ సమాచారం. అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి అడపాదడపా ఒకటి రెండు కేసులు నమోదు చేస్తున్నారని, కానీ అందరికీ తెలిసే అధికారికంగా బెల్ట్ దందా జోరుగా నడుస్తుందని మద్యం ప్రియులే బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నప్పుడు అన్ని రకాల కార్యకలాపాలు ఎన్నికల సంఘం నియంత్రణలోకి వస్తాయి. బెల్ట్ షాపులు ఏదేచ్ఛగా మద్యం అమ్ముతున్న ఎందుకు ఫోకస్ దారి తప్పుతుందని ప్రజల నుంచి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కోడ్ ఉండటంతో పరిమితంగా మాత్రమే తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. కానీ అద్దూ అదుపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వైన్సల నుంచి మొదలుపెడితే మద్యం, బీర్లు బహిరంగంగానే మారుమూల ప్రాంతాల్లోని బెల్ట్ షాపులకు తరలిపోతుందంటే నియంత్రణ నిఘా ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్టు షాపుల దందాను అడ్డుకోవాలని ప్రాంత ప్రజలు, మహిళలు కోరుతున్నారు.

# ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది..

**బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు!**

**ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం:**

**మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు**

**పుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం.. 80 శాతం పైగా స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం**

ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం :

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్యాపింగ్ కోసం ఎక్కడెక్కడ ఎక్విప్‌మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారు.. ఇది అక్షరాలా నిజం. ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతు న్నారు. దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తోంది. ఎవరు సూత్రధారులు? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు? అనేది బయటకు తీస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగడంలో తప్పేముందని, తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకురేపు (బుధవారం) జరగనున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. "గడిచిన రెండేళ్లలో మేం చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుని ప్రజలకు చేరువయ్యాం. అందుకే ఈ పుర ఎన్నికల్లో 80 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతోంది. ఇది జీర్ణించుకోలేకే ప్రతిపక్ష నాయకులు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను ప్రజలు తిప్పికొట్టారు.. అదే ఫలితం రేపు పునరావృతం కాబోతోంది" అని అన్నారు. గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు. గత దొరల పాలనలో పేదలను విస్మరించారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండిగోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. ఖరీఫ్ వేస్తే ఉరికి అన్న కాలం పోయి, ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం" అని వివరించారు. మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

# నేటి పోలింగ్ సజావుగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 11న జరిగే పోలింగ్ ప్రక్రియని సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణి నిమిత్తం స్థానిక ఏకశిల బిఈడి కాలేజ్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి మెటీరియల్ పంపిణి ప్రక్రియని భోజనం, కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని, లైటింగ్, త్రాగునీరు, లంచ్, డిన్నర్ ఏర్పాట్లు బాగుండాలని, సిబ్బందిని, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు పోలింగ్ కేంద్రాలకు చేర్చుటగాను ఎస్కార్ట్ వాహనంతో వెళ్లాలని, బ్యాలెట్ బాక్స్‌లు సరిగ్గా ఉన్నాయా లేవో సరిచూసుకోని సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ప్రతీ పోలింగ్‌స్టేషన్‌లో జరుగుతున్న పోలింగ్ తీరును నిశితంగా పరిశీలించాలని ఏమైనా సమస్యలు గమనిస్తే వెంటనే తమదృష్టికి



తీసుకరావాలని మైక్రో అబ్జర్వర్‌లకి కలెక్టర్ తెలియజేశారు. అనంతరం స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ హాల్స్‌కి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. సీసీకెమెరాల ఏర్పాటు, బ్యాలట్ బాక్స్‌లు తీసుకరావడం, టేబుల్స్ నిర్వహణ తదితర అంశాలమీద అధికారులకు కలెక్టర్ పలుసూచనలని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డివో గోపిరాం, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



**తరిగొప్పుల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలపరిధి బొంతగట్టు నాగారం గ్రామానికి చెందిన రైతు ఇరుమళ్ళ బాపురాజు ఇటీవల విద్యుత్‌షాక్ గురై మరణించడంతో నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వ్యక్తిగత సహాయం క్రింద 25వేల రూపాయలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్ మోహన్‌రెడ్డి ద్వారా మంగళవారం భాధిత కుటుంబానికి అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు తోడుంటుందని సభ్యులు భరోసా కల్పించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కుర్రె మల్లయ్య, భూక్య జుమ్లాల్, ఏడెల్లి శ్రీనివాస్, పొగాకుల రవి, అనంతారం సుధాకర్, చంద్రయ్య, కంభం సంపత్, మర్రి కుమార్, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటివైద్య శిబిరం



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంలోని అతిథిగృహంలో మంగళవారం ఉచితకంటి వైద్యశిభిరం నిర్వహిం చారు. ఎన్నారై కేర్ అసుపత్రికి చెందిన గణేశ్ ఆధ్వర్యంలో మెగా శిబిరం నిర్వహించి కంటిలోపం ఉన్నవారికి పరీక్షలు నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమున్న వారికి కంటి ఆపరేషన్ నిమిత్తం హైద్రాబాద్ తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింగరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎంతోమంది పేదలకు ఈ శిబిరం దోహదపడింద న్నారు. వైద్య సిబ్బందికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐ కేర్ ప్రతినిధి గణేశ్, కాకతీయ మెడికల్ కళాశాల వైద్యబృందం, గ్రామ ఉపసర్పంచ్ బైరి రజిత, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మహారాజ్ ధర్మ ప్రచార రథయాత్ర

**నడిగూడెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

మండలంలోని ఏ క్లాస్ ఖాన్ పేట తండాలో మంగళవారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ధర్మ ప్రచార రథయాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హిందూ సమాజాన్ని ముఖ్యంగా బంజారా సమాజాన్ని ఏకం చేయడం ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో ఈ రథయాత్ర దేశవ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ, గ్రామ పెద్దలు కొబ్బరి కాయలు కొట్టి పూలమాలలు వేసి మేళ తాళాలు సాంప్రదాయ నృత్యాలు భక్తి గీతాలతో ఘనస్వాగతం పలికారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సమైక్యంగా కృషి చేయాలని సర్పంచ్ దారావత్ వరలక్ష్మి వెంకటరమణ కోరారు.

## కొడకండ్ల అభివృద్ధే లక్ష్యం

## - సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్



**కొడకండ్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేసినట్లే కొడకండ్ల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చేసే విధంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కృషి చేస్తామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. మంగళవారం కొడకండ్ల మండలకేంద్రంలోని పోతురాజు ఇంటి వద్ద మురికినీటి కాలువసమస్య ఉండగా తాత్కాలిక పనులను చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొన్నిపనులు అత్యవసరంగా చేయాల్సి రావడంతో తాత్కాలిక ప్రాతిపదికన పనులు చేయడం జరిగిందని, త్వరలోనే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అన్నిసమస్యలను గుర్తించి స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో శాశ్వత ప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండీ. షన్న, కార్యదర్శి మహేష్‌కుమార్, మాజీ కో-ఆప్షన్‌సభ్యులు ఎండీ. నసీరుద్దీన్, వార్డ్ సభ్యులు అరుణ్‌కుమార్, మార్గం వంశీకృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెరుక సంఘం అధ్యక్షునిగా శ్రీనివాస్



**కొడకండ్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

కొడకండ్ల గ్రామ పురుగిరి క్షత్రియ పెటిక కుల గ్రామసంఘం నూతన అధ్యక్షుడిగా శ్రీరాం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొడకండ్ల మండలకేంద్రంలో మంగళవారం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలో భాగంగా ఎన్నిక అధికారులుగా ఉన్న ఉప్పల ఉపెందర్, చిలుసాని సుధాకర్, కడారి సోమయ్య నిర్వహణలో గౌరవ అధ్యక్షునిగా పేరం క్రిష్ణయ్య, శ్రీరాం శ్రీనివాస్‌ని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్లు సంఘపెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా కడారి శివరాములు, కార్యదర్శిగా చిలుసాని రవి పెటిక, కోశాధికారిగా చిలుసాని మల్లేష్, ఉపాధ్యక్షులుగా ఉప్పల సోమనారయణ, ఉప్పల మహేష్, సహయ కార్యదర్శిగా బూసాని పూర్ణచందర్, గౌరవ సలహదారులుగా కడారి సోమయ్య, చిలుసాని సుధాకర్, దొంగరి బయ్యన్న, చిలుసాని యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీరాం శ్రీనివాస్ మాట్లాడుతూ పెరికకుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ఆశీర్వదించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కులసంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## 108 వాహన ఆకస్మిక తనిఖీ

**నల్లబెల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ప్రాంగణంలో ఉన్నటువంటి 108, (అంబులెన్స్) వాహనాన్ని సంబంధిత జిల్లా మేనేజర్ గుర్రపు భరత్ కుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. 108 వాహనాన్ని నిర్వహించే రిజిస్టర్ తో పాటు వైద్య పరికరాలు. మందులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాల్ సెంటర్ నుండి వచ్చే సమాచారాన్ని బట్టి అనారోగ్యంతో ఆపదలో ఉన్న వ్యక్తి కేసును వెంటనే ఆలస్యం చేయకుండా రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. సంఘటన స్థలానికి సకాలంలో చేరుకొని బాధితులకు ప్రథమ చికిత్స అందిస్తూ అందుబాటులో ఉన్న ఏరియా ఆసుపత్రికి తరలించాలని ఆయన సూచించారు. విధుల పట్ల సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్నటువంటి 102 వాహనపు సేవలను గర్భిణీ స్త్రీలకు ఉపయోగించుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం సిబ్బందికి శాఖపరమైన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి ప్రవళిక, పైలెట్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## అంగడి ఏర్పాటుకు కోసం పనులు పూర్తి

**ఖానాపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**



ఖానాపురం గ్రామపంచాయతీకి సంబంధించిన రామాలయం వీధిలోని ఖాళీ స్థలాన్ని శుక్రవారం నిర్వహించే అంగడి కోసం స్థలంలో పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ గ్రామస్తులతో కలిసి శుభ్రం చేయించారు. గ్రామానికి ఆర్థికంగా వనరులు పెంచే అంగడికి గ్రామస్తులందరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు వేములపల్లి వెంకట ప్రసాద్ రావు, మాజీ సర్పంచులు తక్కలపల్లి రమేష్, పరుచూరి సుబ్బారావు, గ్రామస్తులు మచ్చిక అశోక్ పరుచూరి నరేంద్ర, నెల్లూరి సాంబశివరావు, మొహినుద్దీన్, మలికంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం



**నర్మెట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

నర్మెట మండలంలోని ఇప్పలగడ్డ గ్రామానికి చెందిన బండి బిక్షపతి సతీమణి బండి కళ్యాణి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిన్నరాత్రి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ ధరావత్ రాజమణి కళ్యాణి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇట్టబోయిన సురేష్, వార్డు సభ్యులు ఇట్టబోయిన శ్రీను, బానోతు కుమార్, బండి వెంకన్న, ఉప్పలయ్య, మేకల మల్లేష్, ధరావత్ రాజునాయక్, మధు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఓటర్ తీర్పు

## ఓటు హక్కును వినియోగించుకోనన్నా ప్రజలు

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపాలిటీలో నీ పదమూడు వార్డులో కౌన్సిలర్లను ఎన్నుకోవడానికి నేడు పట్టణంలోని ప్రజలు ఓటు హక్కును వినియోగించు కొనున్నారు. 13 వార్డులకు గాను మొత్తం 12,400 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కొనున్నారు. వీరిలో పురుషుల కన్నా మహిళల ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించు కోవటానికి మున్సిపల్ అధికారులు 26 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశారు. ప్రతి బూత్ వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసు బందోబస్తు తో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు




చేశారు. పోలింగ్ కేంద్రాల తో పాటు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, డిసిపి పరిశీలించారు. మంగళవారం సాయంత్రానికి ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఏర్పాట్లను చేసుకున్నారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కానుండటంతో ఆయా పార్టీల నాయకులు తగు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# సమ్మెకు దూరంగా ఉండండి: జి.యం.లు

రామగిరి ప్రభాతవార్త:



కొన్ని కార్మిక సంఘాలు ఈనెల 12న తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు కావాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజరు సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు కోరారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈ నెల 12 న సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఏరియాలలోని వివిధ గనులు, విభాగాల అధిపతులతో మంగళ వారం జిఎం కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి ఉద్యోగులకు సంబంధించినవి కావని, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కావని అన్నారు. దీనిపై సంబంధిత ఉద్యోగులకు అవగాహన కల్పించి సమ్మెకు దూరంగా ఉండాలని తెలియజేయాలన్నారు. సింగరేణి సంస్థ పరిధిలో సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకొనే అవకాశం ఉన్నందున సమ్మెకు దూరంగా ఉండాలని ఉద్యోగులను కోరారు. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని, సమ్మెలో పాల్గొనడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లడమే కాకుండా, ఉద్యోగులు కూడా వేతనాలు కోల్పోయి నష్టపోతారని అన్నారు. కావున ఉద్యోగులు సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వి.వి. సుధాకర్ రెడ్డి, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులు కాశీవిశ్వేశ్వర రావు, మురళీ కృష్ణ, సుదర్శనం, రాజా రెడ్డి, బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర కుమార్, ఉదయ్ భాస్కర్, సి.జె.సురేఖ, కళ్యాణ చక్రవర్తి, షబ్బీరుద్దీన్, పాపయ్య, రాజేశ్వరి, వివిధ గనుల అధికారులు, సంక్షేమాధికారులు, పాల్గొన్నారు.

# బ్యాంకుల్లో కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

## వినియోగదారులకు యూనియన్ బ్యాంకు అవగాహన

రామగిరి ప్రభాతవార్త:

ప్రతి వినియోగదారుడు కేవైసీ(నో యువర్ కస్టమర్) తప్పనిసరిగా చేయించుకోవాలని రామగిరి ఎంపిడివో బద్రి శైలజరాణి, రత్నాపూర్ సర్పంచ్ పల్లెప్రతిమపివీరావు, రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ కొత్తర మురళి అన్నారు. రత్నాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్2026 పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి09 నుండి 13వ తేదీ వరకు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం, వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ (విడ్స్) ఆధ్వర్యంలో ప్రతి వినియోగదారునికి బ్యాంకు ఖాతా తెరవడానికి, నిర్వహించడానికి ఈ సదస్సు ఏర్పాటు చేస్తున్నారు. బ్యాంకు ఖాతా తెరవడానికి ఒక ఖిగుర్తింపు ప్రమాణపత్రంఖి, ఇంకా ఖిచిరునామా ప్రమాణపత్రం తో పాటు ఇటీవల ఫోటోగ్రాఫ్ ఒకటి చాలు అని, మీ ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, వోటర్స్ ఐడెంటిటీ కార్డ్, పాస్పోర్ట్ లేదా ఎన్ఆర్ఆజీఏ కార్డు గుర్తింపు ఇంకా చిరునామా ప్రమాణపత్రం, రెండిటికీ పనికొస్తుందని, ప్యాన్ కార్డ్ గుర్తింపు ప్రమాణపత్రం గా మాత్రమే పనికొస్తుందన్నారు. మీ ప్రస్తుత చిరునామా మీ బ్యాంక్ ఇవ్వబడిన అడ్రస్ ప్రూఫ్ ప్రకారంగా లేకపోతే, మీ కొత్త చిరునామా తెలియజేసేందుకు ఒక మామూలు స్పష్టీకరణ పత్రం, గుర్తింపు మరియు చిరునామా ప్రమాణపత్రాల




లేకపోయినా కూడా మీ ఇటీవల ఫోటోగ్రఫీ ఇంకా సంతకంతో మీరు ఒక సేవింగ్స్ బ్యాంక్ లఘు ఖాతా తెరవొచ్చని, రూ. 50,000 వరకు అకౌంట్ బ్యాలెన్స్, నెలకు రూ.10,000/ వరకు విత్ డ్రాల్స్, ఇంకా ఆర్థిక సంవత్సరానికి మొత్తంగా రూ.1 లక్ష వరకు క్రెడిట్స్ సదుపాయం చక్కగా పొందవచ్చని, మీ రిస్క్ ప్రొఫైల్ ని బట్టి బ్యాంక్లకు 2, 8 లేదా 10 సంవత్సరాలకి ఒకసారి మాత్రమే కేవైసీ వివరాలను తిరిగి ఖాయపరచవలసి ఉంటుందని, కేవైసీ ప్రక్రియ వల్ల ఏదైనా కష్టం అనిపిస్తే, దయచేసి మీ బ్యాంక్ ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ చైతన్య, క్యాషియర్ శ్రీధర్, ప్రతిభ, దర్మల తిరుపతి, విడ్స్ సంస్థ నుండి అశోక్, రవి, సుధాకర్, సందవేన కుమార్, కారోబర్ కొండపర్తి శ్రీనివాస్, సిఏ కలికోట సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రికి ప్రత్యేక బస్సులు

మంథని ప్రభాతవార్త:



మహాశివరాత్రి సందర్భంగా మంథని బస్టాండ్ నుండి కాళేశ్వరం వేలాల జాతరకు ఈనెల 14 నుండి 16 వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్ తెలిపారు. మంథని నుండి కాళేశ్వరం కు పెద్దలకు ఫుల్ టిక్కెట్టు రూ .140 పిల్లలకు హాఫ్ టికెట్ రూ.80 అదేవిధంగా మంథని నుండి వేలాల కు పెద్దలకు ఫుల్ టికెట్ రూ.70 పిల్లలకు హాఫ్ టికెట్ రూ.50 చార్జీ ఉంటుందని ఆయన తెలిపారు. ఇట్టి బస్సులలో మహాలక్ష్మి ్ర పథకం వర్తిస్తుందని తెలియజేశారు. కావున మంథని పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

# అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించిన డైరెక్టర్ఇఅండ్ఎం

రామగిరి ప్రభాతవార్త:



అడ్రియాల లాంగ్ వాల్ గనిని డైరెక్టర్ ఇ అండ్ ఎం యం.తిరుమలరావు మంగళవారం సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పుష్ప గుచ్ఛన్ని అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. తదుపరి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించారు. వారు మట్లాడుతూ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులు త్వరగా పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం దివీ 2, వి2 ఫ్లషింగ్ ప్లాంట్స్ లను సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, మేనేజర్ పెంచలయ్య, సర్వే అధికారి హన్మండ్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

రామగిరి ప్రభాత వార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బూస వెంకటరమణ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో మంగళవారం భీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది, వారికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ప్రతి బ్యాంకు ఖాతాదారునికి కేవైసీ తప్పనిసరి

## -యూనియన్ బ్యాంకు రీజినల్ డీజీఎం అపర్ణ రెడ్డి

రామగిరి ప్రభాతవార్త:

ప్రతి బ్యాంకు ఖాతాదారునికి కేవైసీ తప్పనిసరని, ఉన్నవారు అప్ గ్రేడ్ చేయించుకోవాలని మంథని యూనియన్ బ్యాంకు రీజినల్ డిజిఎం అపర్ణ రెడ్డి కోరారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల మేరకు దేశంలోని బ్యాంకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సావాలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా మంథని యూనియన్ బ్యాంకు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో కేవైసీ స్కీం మీద అవగాహన కల్పించేందుకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని అపర్ణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు కేవైసీ కలిగి ఉండాలని, లేని చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు పొదుపు చేసుకోవాలన్నారు. మోసగాళ్ల బారిన పడవద్దని హితువు పలికారు. విద్యార్థి దశ నుంచే పొదుపు, డిపాజిట్లు, ఆర్ డిలపై అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ డిఎం సిహెచ్ వెంకటేష్, బ్యాంకుల మేనేజర్లు మురళీ (రత్నాపూర్), గోపికృష్ణ (బేగంపేట), సెంటినరీ కాలనీ స్టేటబ్యాంకు మేనేజర్ రాజారాం, సి.ఎస్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హక్కుల కాలరాసేందుకే నూతన కార్మిక చట్టాలు



**ఫిబ్రవరి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

:భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు మంగళవారం అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఉద్యోగ, కార్మిక హక్కుల సాధనలో భాగంగా జాతీయ సార్వత్రిక సమ్మె సన్నాహక సమావేశ ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 11న వేయి స్తంభాల దేవాలయం నుంచి కాజీపేట రైల్వే స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 12 గురువారం రోజున జరిగే జాతీయ సార్వత్రిక కార్మికుల సమ్మెలో అన్ని సంఘాలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.నూతన కార్మిక చట్టాల కారణంగా కార్మికులు వారి కనీస హక్కులను కోల్పోతున్నారని అన్నారు. పనికి తగ్గ వేతనం, సెలవులు, నిరసన తెలిపే హక్కులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని వివరించారు. మేనేజ్మెంట్ వారి పరిశ్రమలో పని చేసే ఉద్యోగిని హైర్ అండ్ ఫైర్ విధానంలో తీసుకొనే అవకాశం ఉందని తెలిపారు. కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకోవడం, హక్కుల సాధనకు ఉద్యమిస్తే వారిని తొలగించే ప్రమాదంలో ఉద్యోగులు ఉంటారని, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలు పొందలేని పరిస్థితి నూతన కార్మిక చట్టాల ద్వారా వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యూనియన్లను ఏర్పాటు చేసుకునే హక్కును సైతం కోల్పోతారని అన్నారు. కార్మికుల హక్కుల కోసం అన్ని సంఘాలు ఏకమై కేంద్రంపై పోరాడుదామని పిలుపునిచ్చారు. రైతు ఉద్యమమే స్ఫూర్తిగా కార్మికులందరం ఉద్యమిద్దామని సూచించారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి. జాతీయ సార్వత్రిక సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని తెలిపారు.4 నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి డిమాండ్ చేశారు. సమావేశంలో పాల్గొన్న బీఆర్టీయూ హనుమకొండ జిల్లా కన్వీనర్ నాయిని రవి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సారంగపాణి, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు రాజేందర్, ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు , ఎంపటీఏడీయూ అధ్యక్షులు ఇసంపల్లి సంజీవ, శ్రీధర్ రెడ్డి, అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, టీబీఎన్ఆర్కే పి శివకుమార్, భిక్షపతి, రాజు, జీడబ్ల్యూఎంసీ నాయకులు భిక్షపతి, ధర్మరాజు, ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నర్సింగ్, హోటల్ యూనియన్ అధ్యక్షులు రఘుబాబు, కార్మిక నాయకల్లు నారయణ గిరి రాజు, పలు సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# 2026 మేడారం జాతర విజయవంతంపై ఆర్టీసీ సక్సెస్ మీట్



**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడి సోలమన్**

**ఫిబ్రవరి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:మేడారం 2026 జాతర విజయవంతంగా నిర్వహించబడిన సందర్భంగా వరంగల్ రీజన్ ఆధ్వర్యంలో జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ నందు సక్సెస్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్ మాట్లాడుతూ, మేడారం జాతర డ్యూటీల కోసం వివిధ డిపోల నుండి వచ్చిన సిబ్బందికి వరంగల్ రీజన్ పరిధిలో మంచి వసతి సదుపాయాలు కల్పించబడినట్లు తెలిపారు. కొంతమంది డిపోలలో సిబ్బంది స్నానం చేసేందుకు వేడి నీటి సదుపాయం ఏర్పాటు చేసిన అధికారులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా సిబ్బంది అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి జాతరను విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో జాతర ఏర్పాట్లు చేసి వివిధ విభాగాల అధికారులతో సమన్వయం సాధించడంతో ఈ మహోత్సవం విజయవంతమైందని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ 1 డిపో మేనేజర్ పుప్పాల అర్పిత మరియు వారి టీం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్ , డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, విజిలెన్స్ !! సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ రవీందర్ , అకౌంట్స్ ఆఫీసర్ రవీందర్, పర్సనల్ ఆఫీసర్ డి. సైదులు, వరంగల్ రీజియన్ అధికారులు, వివిధ డిపోల డిపో మేనేజర్లు, ట్రాఫిక్ మెకానికల్ సూపర్వైజర్లు, డి ఐ లు, సేఫ్టీ వార్డెన్లు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్ లు, సెక్యూరిటీ సిబ్బంది ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అమెరికాతో ఒప్పందం దేశ ప్రయోజనాలకు ప్రమాదకరం



**ఫిబ్రవరి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: దేశ ప్రధాని నరేంద్ర మోడీ డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారి దేశ ఆర్థిక వ్యవస్థను ప్రజల ప్రయోజనాలను అమెరికా కు తాకట్టు పెడుతున్నాడని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్ సెంటర్ లో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏ.ఐ.యు.కె.ఎస్, టి.యు.సి.ఐ, పి.డి.ఎస్.యు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో “మోడీ ప్రభుత్వం అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని“ డిమాండ్ చేస్తూ “మోడీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం“ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ భారత పార్లమెంటులో చర్చించకుండా కోట్లాదిమంది రైతాంగానికి మరణ శాసనంలా మారబోవు ఒప్పందాలను అమెరికాతో మోడీ ప్రభుత్వం చేసిందని అన్నారు. దేశం లోని చిన్న, సన్నకారు రైతులు మొక్కజొన్న ,పత్తి, సోయాబీన్ లాంటి పంటలు పండిస్తూ మద్దతు ధరలం లేక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి, అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ఉపాధ్యక్షులు మైదంపాణి, టి.యు.సి.ఐ. జిల్లా కార్యదర్శి అర్షం అశోక్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, వరంగల్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, అర్షం శ్రీనివాస్, కనకయ్య, కొమురయ్య, బి.అశోక్, ఐలయ్య, గోపి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గట్లనర్సింగాపూర్ పాఠశాలలో ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్

**భీమదేవరపల్లి:ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)**

మండలంలోని గట్ల నర్సింగాపూర్ ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల , ఉపన్యాస ,వ్యాసరచన , చిత్ర లేఖనం అదేవిధంగా సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో విద్యార్థులను అలరించాయి. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు డోరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ హర్యానా ప్రజల సంప్రదాయాలు వేశాలంకరణలు ఒకరు ఇంకొకరుతో పంచుకోవడం, భాషల తీయదనాన్ని తెలుసుకోవడం, ఈ బి ఎస్ బి యొక్క ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు మాదాసు విజయకుమార్ , లలిత,భాగ్యలక్ష్మి మ్మ ,శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్ , నవీన్ లక్ష్మణ్ శ్రీనివాస్, సంపత్, కావేరి ఏవో రామ కిషన్ రాజు విద్యార్థులకు అమూల్య సందేశాలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# మహబూబ్ నగర్ లో రైతు పొలంబడి

**రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 10**




నేటి రోజున మహబూబ్ నగర్ గ్రామంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ నుండి వచ్చిన ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ హున్నప్పగౌడ ఆధ్వర్యంలో రైతు పొలంబడి కార్యక్రమం నిర్వహించి వచ్చిన రైతులకు లింగాకర్షక బుట్టలు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ. ఉదయ శంకర్ మాట్లాడుతూ వ్యవసాయం లో సమగ్ర సస్య రక్షణ పద్ధతులైన లోతు దుక్కులు, ఎర పంటలు, లింగకర్షక బుట్టల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శ్రీ హున్నప్పగౌడ మొక్కజొన్న పంట ను ఆశించు పురుగులు తెగుళ్ల గురించి చెప్పి వాటిని ఎలా నివారించాలి అనే విషయాన్ని కూడా చెప్పారు. గ్రామ సర్పంచ్ శ్రీ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ కోసం నిర్వహించబడే ఈ పొలంబడి కార్యక్రమాన్ని ఉపయోగించుకొని ।శిలీ పద్ధతులు పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్ రెడ్డి , గ్రామ పెద్దలు మరియు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు. ది।శిలీది హైదరాబాద్ వారు, రైతులందరికీ లింగాకర్షక బుట్టలు పంపిణీ చేశారు. రైతులు అందరూ ఈ పొలంబడి కార్యక్రమాన్ని అభినందించారు.

# రైతులకు తప్పని యూరియా తిప్పలు

**ఆత్మకూర్ ప్రభాత వార్త ఫిబ్రవరి 10**

ఆత్మకూరు మండలంలోయూరియా ఎరువుల కోసం రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాలలోని రైతులకు అనేకమందికి స్మార్ట్ ఫోన్లు లేవు పైగా చాలామంది రైతులు నిరక్షరాసులే కావడంతో మొబైల్ యాప్ బుకింగ్ నిబంధన రైతులను ఆందోళనకు గురిచేస్తుంది. ఇలాంటి పరిస్థితులలో యూరియా బస్తాలను మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేయాలనే నిబంధన మరింత రైతులను ఆందోళనకు గురిచేస్తుంది. ప్రస్తుతం యూరియా బస్తాలు కొనుగోలు చేయాలంటే ఫర్టిలైజర్ యాప్ ద్వారా ముందస్తు స్లాట్ చేసుకోవాల్సిందే వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వతీక సమ్మెను జయప్రదం చేయండి

**ఫిబ్రవరి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:కార్మిక హక్కులను నిలబెట్టుక ేనేందుకు నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జాతీయ కార్మిక సంఘాలు ఒకటే చేస్తున్న సమ్మెలో సంఘటితం అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెకు తరలి రావాలని ఐ ఎన్ టి యు సి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కస్తూరి రవి ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్మిక వర్గం చికాగో నగరంలో కొట్లాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల పొట్ట కొట్టి నాలుగు లేబర్ కోడ్ విధానాలను తీసుకువచ్చి ఆదాని, అంబానీ, బడ కార్పొరేట్ పెట్టుబడి దారులకు కొమ్ముకాస్తూ మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని వారు అన్నారు. ఇక ముందు కార్మిక లోకం కళ్ళు తెరిస్తే ఎలా ఉంటుందో మోడీ ప్రభుత్వం చూడబోతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్ విధానాలను వెంటనే వెనక్కు తీసుకోవాలని కస్తూరి రవి అన్నారు. లేనిచో కేంద్రంపై మరింత ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఇందుకుగాను ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు బ్యాంకు ఉద్యోగులు, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులతో పాటు ఆర్టీసీ కార్మికులు ఆటో ఇతర క్యాబ్ హెవీ వేకిల్స్ డ్రైవర్లు మరియు సిటీలో ఉన్న అన్ని షాపింగ్ మాల్స్ మున్సిపాలిటీ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే ఉపాధి హామీ కార్యాలయాలు మూసివేస్తాం

### జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జాక్

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



గత 24 నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ ఉద్యోగుల బిల్లులు చెల్లించకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ కార్యాలయాలు మూసివేస్తామని జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జాక్ చైర్మన్ నారగోని సునీత ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డిఆర్డిఓ కార్యాలయానికి జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల కార్యవరణ సమితి ద్వారా తమ సమస్యలను తెలియజేసి వినతి పత్రాన్ని అందజేశారు. గత 24 నెలలుగా ఆఫీస్ మెయింటెనెన్స్, అయినా కరెంట్ బిల్లు, ఇంటర్నెట్ బిల్లు, ప్రింటర్స్ పేపర్, మరియు స్టేషనరీ, బిల్లులు ఇవ్వకుండా మండల కార్యాలయంలో పనిచేసే ఉపాధి హామీ ఉద్యోగులు అప్పులు చేసి కార్యాలయ నిర్వాణ ఖర్చులు భరించాల్సి వస్తుందని గత 24 నెలలుగా పెండింగ్లో ఉన్న బిల్లులు త్వరగా చెల్లించని యెడల రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం మేరకు అన్ని మండలాలలో ఈనెల 16వ తారీకు నుంచి ఉపాధి హామీ కార్యాలయాలు మూసివేస్తామని డిఆర్డిఓ కు వినతి పత్రం ఇచ్చినట్లు ఉపాధి హామీ జాక్ తెలిపింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జాక్ చైర్మన్ నారగోని సునీత మరియు ఏపీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ రాజు, కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్, ఇసీల సంఘం నాయకులు మనోహర్ , ప్లాంటేషన్ మేనేజర్ కిషోర్, నరేందర్, గణేష్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆలోచించాలి.. ఓటును ఆగమాగం చేయకండి

### ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

ములుగు ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కులమర్రి లక్ష్మణ్ బాబు యువతకు ఒక ముఖ్యమైన బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాజకీయాల పట్ల సీరియస్గా దృష్టి సారించాలని, ఈ దేశం మీద రేపటి భవిష్యత్తు కూడా మీదే యువత అంటే కేవలం ఓటు వేసే యంత్రాలు కాదు, ఈ సమాజ గతిని మార్చే శక్తి మీరు తీసుకునే ఒక్క నిర్ణయం రాబోయే ఐదేళ్లలో మన ఊరి అభివృద్ధిని శాసిస్తుంది తెలికగా తీసుకోవద్దు మున్సిపల్ ఎన్నికలంటే ఏదో మొక్కుబడిగా జరిగేవి కావు వీటిని తేలికగా తీసుకోవద్దని యువతను కోరారు. మీ వార్డులో, మీ మున్సిపాలిటీలో నిజమైన మార్పు రావాలంటే మీ ఆలోచనల్లో పదును ఉండాలి. ఓటును ఆగమాగం చేయకండి ఎన్నికల సమయంలో వచ్చే ప్రలోభాలకు లొంగిపోయి, ఎవరో చెప్పారనో, తాత్కాలిక ప్రయోజనాలకో ఆశపడి భవిష్యత్తును పణంగా పెట్టవద్దు ఆలోచించి, విజ్ఞతతో ఓటు వేయండి. అభివృద్ధికి అండగా నిలవండి. మన ములుగు జిల్లా ప్రగతి పథంలో సాగాలన్నా, మౌలిక వసతులు మెరుగుపడాలన్నా అది యువత చేతుల్లోనే ఉంది. విద్యావంతులైన యువత రాజకీయ పరిణామాలను గమనించి, అభివృద్ధిని కాంక్షి చే నాయకత్వానికి అండగా నిలవాలి. యువత కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో వాస్తవాలను గమనించి మన ప్రాంత బాగు కోసం బాధ్యతగా ఓటు వేయాలని లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు.

## ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించాలి

### ఈ నెల 15 నుంచి 17 వరకు జాతర నిర్వహణ.

### సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలి

### భక్తుల నుంచి ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు ప్రభాతవార్త:



అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఈవో లతో కలిసి ఆయా శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా పారిశుద్ధం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు మహా శివరాత్రి మహోత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో ఆదివాసీ వ్యాపారస్తుల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(తాడ్వాయి)ప్రభాతవార్త

మేడారం గ్రామంలోని గద్దె గుడి వద్ద ఆదివాసీ వ్యాపారస్తులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో అందరి ఆమోద్య యోగంగా ఆదివాసీ వ్యాపారస్తుల కమిటీని ఎన్నుకున్నారు. మేడారం ఆదివాసీ వ్యాపారస్తులు కమిటీ అధ్యక్షులుగా బంగారి సులోచన , ఉపాధ్యక్షులుగా ఆలం సమ్మరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆదివాసీ వ్యాపారస్తుల సమస్యల పై చర్చించుకున్నారు. మేడారం జాతర ప్రాంగణంలో మేడారం చుట్టుపక్కల రోడ్లకు ఇరువైపుల ఖాళీ స్థలాల్లో మేడారం ప్రజలు, పూజారులు, యువత దుకాణాలు పెట్టుకునే విధంగా గ్రామపెద్దల సమక్షంలో తీర్మానం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మేడారం గ్రామంలో ఆదివాసీలే వ్యాపారం చేయాలన్నారు. మేడారం ఆదివాసీ వ్యాపారస్తులు కమిటీ కార్యవర్గ సభ్యులుగా సిద్దబోయిన జగ్గారావు, పీర్ల వెంకన్న, సిద్దబోయిన స్వామి, చిడెం బాబురావు, కొక్కెర రమేష్ , తలండ్ల గౌరక్క, సిద్దబోయిన సావిత్రి, సిద్దబోయిన సత్యవతి, సిద్దబోయిన విజయ, చిడెం మాణిక్యం, కొక్కెర సుజాత, సిద్దబోయిన విజయలక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు.



# ఏటూరునాగారం వార్త

## వీరభద్రవరంలో ఆరోగ్య మహిళా క్లినిక్

వెంకటాపురం ప్రభాత వార్త.




వీరభద్ర వరంలో ఆరోగ్యమహిళ క్లినిక్ వైద్య అధికారులు నిర్వహించారు. 45 మంది మహిళల రక్తనమూనాలు సేకరించారు. ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. వైద్య అధికారులు అజ్మీరా జ్యోతి, యాకమ్మ, శాంత, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్లపై ఫీల్డ్ విజిట్ చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



గోదావరి నది పుష్కరాలు-2027 ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని పుష్కర ఘాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి పూర్తి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ముళ్లకట్ట, రామన్నగూడెం, మంగపేట, వెంకటాపురం ప్రాంతాల్లోని ఉన్న ఘాట్ల పరిస్థితులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమగ్ర వివరాలు అందించాలని సూచించారు. పుష్కరాల సందర్భంగా గోదావరి తీరం వద్దకు వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, భద్రత, రాకపోకలు వంటి అంశాలపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదికను తదుపరి సమావేశంలో చర్చకు తీసుకురావాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి, ఆర్డీఓ, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఫైర్ అధికారి, నీటిపారుదల, వైద్య, పర్యాటక, ఆర్&బ్ల్యూఎస్, డీపీఆర్ఓ, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

### విద్యార్థులకు కేవైసీ, సైబర్ నేరాలపై అవగాహన

ఏటూరునాగారం ప్రభాత వార్త,



ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా మంగళవారం గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కేవైసీ ప్రాముఖ్యతతో పాటు సైబర్ నేరాలపై జాగ్రత్తలు వివరించారు. బ్యాంకింగ్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, లింకులు, ఓటీపీలు పంచుకోవద్దని సూచించారు. ఖాతా భద్రత కోసం కేవైసీ నవీకరణ ఎంత ముఖ్యమో తెలియజేశారు. అనంతరం కళాశాల ఆధ్వర్యంలో వాకథాన్ (నడక) నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు అధికారి జి. జయప్రకాష్, కళాశాల ప్రిన్సిపాల్ రేణుక, సిబ్బంది, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల నిర్వహణకు అధికారులు పూర్తి స్థాయిలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మొత్తం 48 వార్డులకు ఎన్నికలు జరుగుతుండగా 193 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఓటర్ల సౌకర్యం కోసం 144 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 835 మంది అధికార, సిబ్బందికి ఎన్నికల విధులు కేటాయించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డీఆర్సీ కేంద్రం ఏర్పాటు చేయగా మంగళవారం మధ్యాహ్నం ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లు ఎన్నికల సామాగ్రితో సహా తరలి వెళ్లారు. డిఆర్సి కేంద్రాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి సందర్శించి అధికార సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. ఎన్నికల అబ్జర్వర్ జి రమేష్ మిర్యాలగూడ డీవీసీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల జిల్లా సహాయ అధికారి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డి ఈ వెంకన్న,తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్వో జ్ఞానేశ్వరి, టీఎంసీ బక్కయ్య, రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ బాలు నాయక్, జిల్లా మాస్టర్ ట్రైనర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య యాదవ్ , మతిన్ లు ఉన్నారు

## రేపే మున్సిపల్ పోలింగ్

**యంత్రాంగం అప్రమత్తం**

**!ప్రశాంతంగా, పకడ్బందీగా పోలింగ్ జరగాలి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా, సజావుగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. ఈ నెల 11న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తమైందని తెలిపారు. మంగళవారం చౌటుప్పల్, పోచంపల్లి మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి అందిస్తున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ, భోజన ఏర్పాట్లు, మౌలిక వసతులను స్వయంగా పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు.పోలింగ్ సిబ్బందికి తగిన లైటింగ్, త్రాగునీరు, లంచ్, డిన్నర్ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు సక్రమంగా ఉన్నాయా లేదా సిబ్బంది ముందుగానే పరిశీలించుకోవాలని, అనంతరం ఎస్కార్ట్ వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించాలని సూచించారు.జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సామాగ్రిని పరిశీలించి జాగ్రత్తగా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుండగా, ఈ రోజు రాత్రికల్లా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. ఓటర్లు ఉదయమే పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి అని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.ప్రతి పోలింగ్ స్టేషన్‌లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షి ంచాలని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని అమెరికాకు తాకట్టు పెడుతున్న బీజేపీ సర్కార్

**రామన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

చీకటి వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొని భారత వ్యవసాయరంగాన్ని మోడీ ప్రభుత్వం ట్రంపుకు తాకట్టు పెడుతుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ఆరోపించారు. మంగళవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాన్ని నిరసిస్తూ స్థానిక సుభాష్ సెంటర్ లో మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యంతర ట్రేడ్ డీల్ మూలంగా ఉత్పత్తులపై డ్యూటీ తగ్గింపు, సోయాబీన్, మొక్కజొన్న రైతులకు గడ్డు కాలమే అని అన్నారు.500 బిలియన్ డాలర్ల వ్యాపారం పేరిట దేశ సార్వాభౌమాత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టె ప్రయత్నం జరుగుతుందని, తక్కువ ధరలకు చమురు ఇస్తున్నా కొనుగోళ్ళను ఆపివేయడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు.దేశంలోకి వచ్చే వస్తువులపై సుంకాలను తగ్గించి భారత కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల జీవితాన్ని ప్రశ్నార్థకం చేస్తుందన్నారు. ఢిల్లీ రైతు పోరాటంలో మోడీ చేసిన హామీలను తుంగలో తొక్కి దేశ ప్రజలను మోసం చేస్తున్నారని, ఎరువుల మీద సబ్సిడీలు తగ్గించి ధరలు పెంచుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. స్వదేశీ జపం చేసే కేంద్ర బీజేపీ ప్రభుత్వం విదేశాలకు మోకరిళ్ళుతుందని, వీటికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.శానగొండ రాము,బడుగు రమేష్,అంబటి సురేందర్ రెడ్డి,నకిరేకంటి సురేష్,గాదె కృష్ణ,తుర్కపల్లి

## ప్రజల క్షేమమే లక్ష్యంగా నిలిచే నాయకుడికి జన్మదిన వేడుకలు

**కాజీపేట్ ఫిబ్రవరి10(ప్రభాత వార్త)**

ప్రముఖ,ప్రజానాయకులు,ప్రజాసేవకు చిరునామాగా నిలిచిన జంగా.రాఘవరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రోజు పెద్ద ఎత్తువీరాభిమానులు,పార్టీకార్యకర్తలు,నాయకులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి,నాయకుడి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం,ప్రజలకు మరింత సేవ చేసే శక్తి ప్రసాదించాలని,ఆకాంక్షి ంచారు.ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ,పేదల పక్షాన నిలిచే నాయకుడిగా జంగా. రాఘవరెడ్డి ప్రత్యేక గుర్తింపుపొందారు.అనంతరం ఆయన పుట్టిన రోజు సందర్భంగా భద్రకాళి అమ్మవారిని,దర్శించుకున్నారు.రాష్ట్ర ప్రజల సుభిక్షంగా,సంతోష ంగా,ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి ప్రజాప్ర యోజనక రమైన,పాలన



నుకొనసాగించాలని,రాబోయే రోజుల్లో మళ్లీ కాంగ్రెస్,ప్రభుత్వమే అధికారంలోకి రావాలని ఆకాంక్షి ంచారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో సానుకూల,మార్పులు తీసుకువస్తున్నాయని ఈ పాలన మరింత కాలం కొనసాగాలని ఆయన,కోరుకున్నారు.నాయకుడి జన్మదిన వేడుకల్లో స్థానిక నాయకులు,పార్టీప్రతినిధులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంఉత్సాహభరిత,వాతావరణంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## హన్మకొండ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పై ఇసుక మాఫియా దాడి

**హన్మకొండ బ్యూరో,ఫిబ్రవరి 10 : ప్రభాత వార్త.**

.హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం నందనం గ్రామ శివారులోని ఆకెరు వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ అక్రమ ఇసుక రవాణాపై వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ ఎస్.అంకిత్ కుమార్ కు ఫిర్యాదు చేసినందుకు ఇసుక మాఫియాను నడిపిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బుర్ర రాజకుమార్ తన ప్రైవేట్ గుండాలతో బెదిరిస్తూ దాడికి పాల్పడిన సంఘటన నందనం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం,స్థానిక ఎమ్మెల్యే అండదండలతో,ఐనవోలు ఎస్ఐ కనుసన్నల్లోనే యథేచ్ఛగా ఈ అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. యథేచ్ఛగా అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతున్న మాఫియాపై మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్వాలే) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరికంటి సంజీవ రావు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు,సోషల్ జస్టిస్,ఎంపవర్ మెంట్ ఆఫ్ ఇండియా యూనియన్ మినిస్టర్ డాక్టర్ రాందాస్ అత్వాల్ కు దేశ రాజధాని ఢిల్లీ లో ఫిర్యాదు చేశారు. దీంతో కేంద్ర మంత్రి అత్వాల్ విచారణకు ఆదేశించారు.కాగా వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ ఎస్.అంకిత్ కుమార్ విచారణ నిమిత్తం సోమవారం ఆకేరు వాగు సందర్శించారు.ఆ సమయంలో స్థానిక ఎస్సై అక్రమ ఇసుక దందా ఏది కొనసాగడం లేదని డీసీపీ అంకిత్ ను తప్పుదోవ పట్టిస్తున్న క్రమంలో హన్మకొండ జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ గజ్జెళ్ళి శ్రీరాములు దగ్గర ఉండి ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతానికి తీసుకెళ్లి చూపించారు.దీంతో ఇసుక మాఫియా నడిపిస్తున్న బుర్ర రాజ్ కుమార్ ఆగ్రహానికి గురై ప్రైవేటు గుండాలతో దారి అడ్డగించి గజ్జెళ్ళి శ్రీరాములు పై దాడికి దిగారు.కాగా పరిస్థితి చివరకు హింసాత్మక దశకు చేరుకుంది.అక్రమ ఇసుక రవాణాకు వ్యతిరేకంగా ప్రశ్నించినందుకు హనుమకొండ జెడ్పీ మాజీ వైస్ చైర్మన్, బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు గజ్జెళ్లి శ్రీరాములుపై దాడి జరగడం విచారకరం.అక్రమాలను ప్రశ్నించే వారిపై బెదిరింపులు,దాడులు జరుగుతున్నా సంబంధిత అధికారులు మౌనం వహించడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అక్రమ ఇసుక రవాణాపై తక్షణమే ఉన్నతస్థాయి విచారణ చేపట్టి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీకి చెందిన నలుగురు మాజీ ఎమ్మెల్యేలు తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు,వన్నాల శ్రీరాములు,ఒంటేరు జయపాల్,కొండేటి శ్రీధర్ లు వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ కి పిర్యాదు చేశారు. ఇది ఇలా ఉండగా ఇల్లందు లో చట్టం పనిచేస్తుందా? లేక ఇసుక మాఫియా రాజ్యమేలుతుందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు నందనం గ్రామంలో మార్మోగుతున్నాయి.

## యాదగిరిగుట్టలో న్యాయ విజ్ఞాన సదస్సు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రొహిబిషన్ !! ఎక్సైజ్ శాఖ, యాదాద్రి బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్య నిషేధ చట్టాలు, వాటి చెడు ప్రభావాలపై మంగళవారం యాదగిరిగుట్టలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితాలు శూన్యమవుతాయని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాంటి అలవాట్లు జీవితాన్ని అంధకారంలోకి నెట్టేస్తాయని అన్నారు. మత్తు పదార్థాల నిషేధ చట్టం పగడ్బందీగా అమలవుతోందని, ఈ చట్టంలోని ప్రతి నేరాన్ని తీవ్రమైన నేరంగా పరిగణిస్తారని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మత్తు పానీయాల నిషేధంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.జిల్లా ప్రొహిబిషన్ !! ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ కోసం తమ శాఖ కఠిన చర్యలు చేపడుతోందని తెలిపారు. అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నామని, మత్తు పదార్థాల వినియోగం చాప కింద నీరులా పెరుగుతోందని అన్నారు. వ్యాపారులు వివిధ మార్గాల్లో యువతను మభ్యపెడుతున్నారని, ఈ చట్టం కింద నేరానికి పాల్పడితే బెయిల్ కూడా దొరకడం కష్టమని, కఠిన శిక్షలతో పాటు భారీ జరిమానాలు ఉంటాయని ఉదాహరణలతో వివరించారు.యాదాద్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు శ్రీహరి, పెంట రమేష్, మీడియేషన్ న్యాయవాది యం. రాజిరెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్య నిషేధం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండి దకద్రవ్య నిషేధ చట్టం, శిక్షలు, వాటి అమలు విధానాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థుల చదువు, క్రమశిక్షణకు కళాశాలలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, వారి వ్యక్తిత్వ వికాసానికి తరచూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మాదకద్రవ్య నిషేధంపై న్యాయమూర్తి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ !! ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాధాకృష్ణ, దీపిక, వేణుకుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి ఉపేందర్, లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించడం లక్ష్యం

**అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు**

**.మోత్కూర్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త;**

మున్సిపాలిటీలలో ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే జిల్లా యంత్రాంగం యొక్క ప్రధాన లక్ష్యమని, అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు స్పష్టం చేశారు. మంగళవారం మోత్కూరు మున్సిపాలిటీలో వై జె గార్డెన్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు తరలించాల్సిన ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు పరిశీలించారు. పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్లను సందర్శించారు, బ్యాలెట్ బాక్సుల పనితీరు, ముద్రించిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సిబ్బందికి అందించే స్టేషనరీ కిట్లు ప్రతి ఒక్కటి సరిచూశారు. సామాగ్రి పంపిణీలో గందరగోళం లేకుండా ఉండేందుకు అధికారులు అనుసరిస్తున్న తీరును ఆయన పర్యవేక్షి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన సామాగ్రిని సరిచూసుకుని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ముఖ్యంగా బ్యాలెట్ బాక్సుల సీలింగ్, భద్రత విషయంలో ఏమాత్రం నిరక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సహాయ అధికారి కే సతీష్ కుమార్, రిటర్నింగ్ అధికారులు తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో బాలాజీ ఎంపీఓ జనార్దన్ రెడ్డి, పి.ఆర్. డి.ఈ.ఇ. మంగోలాల్, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు పటిష్ట ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వర్ధన్నపేట ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం పరిశీలించారు. వర్ధన్నపేట ఎన్నికలకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలు సజావుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని అన్నారు. ప్రతి బ్యాలెట్ బండిల్ పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. పోలింగ్ సామగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల్లో విధులు నిర్వహించడానికి ఆర్వో, ఏఆర్ఓ, పిఒ, ఏపీఓల తో పాటు పోలీసు సిబ్బంది సుమారు 550 మంది సిబ్బందిని నియమించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీఓ సుమా, డిఓసిడిఓ పుష్పలత, మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపిడిఓ వెంకట రమణ, సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో ప్లాంటేషన్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :




వరంగల్‌ను శుభ్రమైనది, హరితమైన నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో 8తెలంగాణ గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ డి.వి.సంతోష్ మెహర్ నాయకత్వం వహించారు. వివిధ కళాశాలలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కేయూ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్.జగన్నాథస్వామి, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి ముఖ్యఅతిథులుగా హాజరై క్యాడెట్ల సేవాభావాన్ని ప్రశంసించారు. మొక్కలనాటకం ప్రత్యేక కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకుండా రోజువారీ జీవితంలో భాగంగా మారాలని కమాండింగ్ ఆఫీసర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్లు, కేర్‌టేకర్ ఆఫీసర్లు, కళాశాల సీటీఓ నహీదా పర్వీన్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

## స్కిల్ డిజైనర్ టెక్నాలజీస్ కంపెనీతో కేయూ అవగాహన ఒప్పందం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని స్కిల్ డిజైర్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. దీనికి సంబంధించిన అవగాహనా పత్రాలను వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి సమక్షంలో యూనివర్సిటీ తరపున రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, స్కిల్ డిజైర్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ప్రతినిధి శ్రీకాంత్ ముప్పలాడ మార్చుకున్నారు. ఈ ఒప్పందం ఒక సంవత్సర కాలం అమలులో ఉంటుంది. ఈ అవగాహనా ఒప్పందం యొక్క ప్రధానలక్ష్యం నైపుణ్య ఆధారిత శిక్షణ రంగంలో రెండు పక్షాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని పెంపొందించడం. విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, పరిశ్రమకు అనుగుణమైన నైపుణ్యాలను అందించడం వంటివి ఉంటాయని రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జి.హనుమంతు, ఆచార్య టి.మనోహర్, ఆచార్య మామిడాల ఇస్తారి, ఆచార్య ఎస్.వాసుదేవ రెడ్డి, ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, డాక్టర్ కోలాశంకర్ తదితరాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టి తర లిస్తున్న నలుగురి పై కేసు నమోదు

**మూడు ట్రాక్టర్లు ,ఒక జేసీబీ సీజ్**

గీసుగొండ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మరియాపురం గ్రామానికి చెందిన దుగ్గింపూడి ప్రశాంత్ రెడ్డి భూమి లో నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండ అక్రమంగా మట్టి తరలిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, మూడు ట్రాక్టర్లు ఒక జేసీబీ ని పోలీసులు సీజ్ చేశారు.తేదీ 10022026 రోజున ఉదయం 09.30 గంటలకు, గీసుగొండ ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి మరియావురం లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, దుగ్గింపూడి ప్రశాంత్ రెడ్డి భూమి లో నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్నట్టు మూడు ట్రాక్టర్లను ఒక జేసీబీ ని గుర్తించారు. రిదితీ , ట్రాక్టర్ల డ్రైవర్లని విచారించగ గుగులోత్ రాజ్ కుమార్ పల్లారిగూడ, రంపిసి శోభన్ ఊకల్, రంపిస రాంబాబు ఊకల్, కొండగాని మోహన్ రావు మరియపురం అని తెలిసింది. వీరు ప్రభుత్వ అనుమతి పత్రాలు చూపించక పోవడంతో, ఏఎస్సై శ్రీనివాస్ మూడు ట్రాక్టర్లు ,ఒక జేసీబీను స్వాధీనం చేసుకొని నిందితుల తో పాటు వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసామని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## పాఠ్య ప్రణాళికలలో మార్పులు తీసుకురావాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయంలోని సోషల్ సైన్సెస్, ఆర్ట్స్, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాల అధిపతులు, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, సంబంధిత విభాగాల డీన్లతో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం కమిటీహాల్‌లో సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో బోధన, పరిశోధనరంగాల్లో నాణ్యత మరింతగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. సమకాలీన అవసరాలకు అనుగుణంగా పాఠ్యప్రణాళికల్లో మార్పులు తీసుకురావాలని, వివిధ కోర్సుల సిలబస్‌లను నవీకరించాల్సిన అవసరం ఉందని సూచించారు. 2026-27విద్యా సంవత్సరంనుంచి అమల్లోకి వచ్చే విధంగా పాఠ్య ప్రణాళిక మార్పులను ఒక నెల వ్యవధిలో పూర్తి చేయాలని, అందుకు అనుగుణంగా బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, డీన్లు ఆచార్య బి. సురేష్‌లాల్, ఆచార్య రాజేందర్‌కట్ల, క్యాంపస్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్, ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, ఆచార్య మామిడాల ఇస్తారి, ఆచార్య ఎస్.నరసింహచారి, వివిధ విభాగాల అధిపతులు, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు వ్యక్తులకి జైలు శిక్ష

కాజీపేట్ ఫిబ్రవరి10(ప్రభాత వార్త)

వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీస్ ఆదేశాల మేరకు, రాయల.ప్రభాకర్ రావు అడిషనల్ డీసీపీ(ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్) సూచనల మేరకు టి.సత్యనారాయణ ఏసీపీ వరంగల్ ట్రాఫిక్ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ.పి.వెంకన్న ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించగా 14 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వ్యక్తులు పట్టుపడగా అందులో ఇద్దరు వ్యక్తులుమొహమ్మద్,యాకుబ్ పాషా,బానోత్,జుమ్మిలాల్ మోతాదుకు మించి మద్యం సేవించిగా వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా,ఇద్దరు వ్యక్తులకి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప, రెండు రోజుల జైలు శిక్ష విధించి వారిని హుజురాబాద్ సబ్ జైలుకు పంపించారు.

## కేయూ క్యాంపస్ ప్రిన్సిపాల్‌గా ఆచార్య మనోహర్ కొనసాగింపు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ, కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య టి.మనోహర్‌ను మరొక సంవత్సరకాలం కొనసాగిస్తూ, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. ఉత్తర్వులను ఆచార్య టి.మనోహర్ అందుకున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)

భీమదేవరపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి గౌడ్ కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పేదింటికి చేయూత అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీధర్, ఉపసర్పంచ్ ఐలయ్య, జీపిఓ సారంగపాణి, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కేయూ మహిళ బ్యాడ్మింటన్ జట్టుఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



ఫిబ్రవరి 11 నుంచి 15 తేదీల మధ్య తమిళనాడు రాష్ట్రంలోని అన్నా యూనివర్సిటీ లో నిర్వహించనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ (మహిళల) టోర్నమెంట్‌కు కాకతీయ విశ్వవిద్యాలయ జట్టును ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు.

# నేడే పురపోల్‌కు సర్వం సిద్ధం..

- ప్రతీ ఒక్కరూ తమ ఓటుహక్కు వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమని, ఓటర్లు తమ ఓటుహక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు పూర్తిచేశామని, జిల్లాలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీలో ఉదయం



7గంటల నుండి పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5గంటలకు ముగుస్తుందని తెలిపారు. అలాగే జనగామ మున్సిపాలిటీలో 30వార్డులకు గాను 66పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 18 వార్డులకు 36పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో నేడు జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 62వేల 595ఓటర్లు తమఓటు హక్కును వినియోగించుకోనున్నారని, ఇందులో జనగామ మొత్తం 44,045 ఓటర్లలో పురుషులు 21,358, స్త్రీలు 22,678 ఓటర్లు, ఇతరులు 9మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీలో మొత్తం 18,550మంది ఓటర్లకు పురుషులు







8,913మంది స్త్రీలు 9,636మంది అలాగే ఇతరులు ఒక్కరు ఓటుహక్కు కలిగి ఉన్నారని, వీరందరు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. జనగామ మున్సిపాలిటీలో 80మంది ప్రిసైడింగ్ అధికారులు, 80మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 240ఇతర పోలింగ్ అధికారులు అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్‌లో 44మంది ప్రిసైడింగ్, 44మంది సహాయ ప్రిసైడింగ్, 132మంది ఇతర పోలింగ్ అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు. అలాగే జనగామ మున్సిపాలిటీలో 28, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటికి 9మంది మైక్రోఅబ్జర్వర్లును నియమించినట్లు తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన జరుగకుండా ఇప్పటికే ఎఫ్ఎస్‌టీ ఎస్ఎస్‌టీ అండ్ ఎంసీసీ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే 9మంది జోనల్ ఆఫీసర్లను, 9మంది రూట్ అధికారులను నియమించామని తెలిపారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీల్లో ఒక్కొక్కరి వ్యయ (ఖర్చుల) పరిశీలకులను నియమించామన్నారు. ఈనెల 11వ, తేది ( బుధవారం) రోజున ఎన్నికలు జరుగనున్న సందర్భంగా పోలింగ్ బూతులవద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణలో ఎన్నికలు జరుపుటకు ప్రజలు సహకరించాలన్నారు. ఓటర్లు తమఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్‌కేంద్రాలకు తరలివచ్చే సమయంలో 18రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి అనగా ఓటర్‌కార్డు, ఆధార్‌కార్డు, ఉపాధిహామీ జాబ్‌కార్డు, ఫోటో కూడిన పోస్టు ఆఫీసు కార్డు, బ్యాంక్‌పాస్ బుక్, కార్మిక మంత్రిత్వశాఖ ద్వారా జారీచేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్డ్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, లేబర్ గుర్తింపుకార్డు, ఇండియన్ పాస్‌పోర్టు, ఫోటోతొ కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, దివ్యాంగుల గుర్తింపు కార్డు అలాగే ఎం.పి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు తదితర వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఓటు హక్కును వంద శాతం వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు తొడ్పాటును అందించాలన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌కు 22మంది, జనగామ మున్సిపల్‌కు 36మంది కౌంటింగ్ సూపర్‌వైజర్స్‌ను, అలాగే స్టేషన్‌ఘన్‌పూర్‌కు 44మంది, జనగామ మున్సిపల్‌కు 72కౌంటింగ్ అసిస్టెంట్లను నియమించామని తెలిపారు. అలాగే ప్రతిపోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తిగా వెబ్‌కాస్టింగ్ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 13వ తేదినఓట్ల లెక్కింపు జరుతుందని, స్టేషన్‌ఘన్పూర్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ ( జూనియర్‌కాలేజ్), అలాగే జనగామలో ఏకశిల బీఈడి కాలేజ్ లో ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలియచేశారు.

# ప్రేరణతో ప్రోత్సాహం..

## - ప్రతీ విద్యార్థికి విజయోస్తు లేఖ అందచేత

జనగామ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలకు ప్రతీవిద్యార్థి పక్కాయాక్షన్ ప్లాన్‌తో ప్రిపేర్ అయ్యి మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. మంగళవారం ఎస్సీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ వసతిగృహాల్లో గల 10వ తరగతి విద్యార్థీని, విద్యార్థులకు 2025-26 వార్షిక పరీక్షలపైన ప్రేరణ అవగాహన తరగతులను స్థానిక గీతాంజలి పాఠశాల లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యలను పరీక్షించారు. ఈ అవగాహన తరగతులు ఎంతమేరకు విద్యార్థులకు ఉపయోగ పడుతున్నాయి, ఏమేమి నేర్చుకున్నారు అనే విషయాలపైన విద్యార్థులను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తమపిల్లలు ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న తల్లిదండ్రుల కోరికని విద్యార్థులు



నిజంచేసే దిశగా కష్టపడి చదవాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల కేరిర్‌కి పునాది వంటిదని, ఇందులో మంచిమార్కులను సాధిస్తే వారి లక్ష్యాలకు తగ్గట్టుగా పైచదువులకు వెళ్లొచ్చన్నారు. ఏరోజుకి ఆరోజూ విద్యార్థులు తమ సామర్థ్యలను పెంపొందించు కోవాలన్నారు. విజయోస్తు 2.0మెటీరియల్‌ని క్షుణ్ణంగా చదవాలని, అన్ని సబ్జెక్ట్‌ల్లో ఎక్కువ మార్కులు వచ్చేవిధంగా ఎలా చదవాలో తెలుసుకోవాలని, ప్రీవియస్ పేపర్స్‌కి కూడా ఒకటికి రెండు సార్లు ప్రిపేర్ అవ్వాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నాయని పరీక్షలకు రాకుండా ఉండవద్దని ప్రతీ పరీక్షకేంద్రంలో మెడికల్ సిబ్బంది ఉంటారని, వారు మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటారని, ఏ సబ్జెక్ట్‌ని గైర్హాజరు కాకుండా విద్యార్థులు అన్ని సబ్జెక్ట్‌లను అటెండ్ చేయాలన్నారు. ప్రతీ మండలంలో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న టాపర్‌లకు సైకిల్ బహుకరిస్తామన్నారు. పదవ తరగతిలో తాను ఎలాప్రిపేర్ అయ్యారో, ఏఏ సబ్జెక్ట్‌లకు ఏవిధంగా చదివి ముందుకు వెళ్ళారో కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకున్నారు. చదివే టైమ్‌లో చదవాలని, భోజనంచేసే టైంలో భోజనం చేయాలనీ, సమయానికి నిద్రపోవాలని ఇలా ప్రతీదానికి ఒక పద్ధతి పెట్టుకుంటే జీవితంలో అదే క్రమశిక్షణతో మంచిస్థానాల్లో సెటిల్ అవ్వచ్చన్నారు. పరీక్షలు దగ్గరపడుతున్న ఈ నేపథ్యంలో ప్రతీరోజూను సద్వినియోగం చేసుకొని కష్టంగా భావించే సబ్జెక్ట్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రివైజ్, ప్రాక్టీస్, టైం మేనేజ్మెంట్, చేతిరాత మొదలగు అంశాలు ముఖ్యమని, విద్యార్థులు గమనించాలని, పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకి మంచిపేరు తేవాలన్నారు. పరీక్షలను ఆనందంగా ఆత్మ విశ్వాసంతో రాయాలని వారికి స్ఫూర్తినిఇస్తూ తాను స్వయంగా రాసిన విజయోస్తు లేఖ ని కలెక్టర్ విద్యార్థులకు అందించి వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ ప్రేరణ కార్యక్రమంలో మాథ్స్, ఫిజికల్ సైన్స్, హిందీ గైడన్స్ అండ్ కౌన్సిలింగ్ తదితర సబ్జెక్ట్‌ల మీద విద్యార్థులకు టీచర్‌లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీఓ, బిసి, మైనారిటీ సంక్షేమశాఖ అధికారులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం

జనగామ కల్చరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 14నుండి 18వరకు జరిగే మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ షేక్



రిజ్వాన్‌భాషా కి ఆహ్వాన పత్రికను ఆలయ ఈవో బి. లక్ష్మీప్రసన్న, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి అందించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవగిరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



# రిసెప్షన్ కౌంటర్ పరిశీలించిన అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మంగళవారం సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ అవసరమైన ఏర్పాట్లు, కౌంటర్లు, సామగ్రి పంపిణీ, రిసెప్షన్ డెస్కులు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, సీసీటీవీ పర్యవేక్షణ, త్రాగునీరు వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా, భద్రతా ప్రమాణాల మేరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లు ఎన్నికల నిర్వహణలో కీలకమైనవి పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిఏర్పాట్లు సమయపాలనతో నిర్వహించాలని ఆదేశించారు. ఈపరిశీలన కార్యక్రమంలో ఆర్డీవో స్టేషన్‌ఘనపూర్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# చిల్పూర్ ఎంపీడీవోగా రఘురామకృష్ణ

చిల్పూర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ నూతన ఎంపీడీవోగా మంగళవారం రఘురామక్రిష్ణ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన రఘురామక్రిష్ణకు మండల పరిషత్ కార్యాలయ అధికారులు పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. చిల్పూరు ఎంపీడీవోగా భాద్యతలు నిర్వహించిన శంకర్‌నాయక్ ఇటీవల జిల్లా కలెక్టర్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, లింగాలగణపురం ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తూన్న రఘురామక్రిష్ణను చిల్పూరు ఎంపీడీవో, భాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ కిరణ్‌కుమార్, టీఏ చేరాలు, రమేష్, పంచాయతీ కార్యదర్శులు తిరుమల్ రెడ్డి, అజీజ్ పాషా, మధుసూదన్ పాల్గొన్నారు.

# ఆలయ నూతన కమిటీ ఎన్నిక



తరిగొప్పుల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలపరిధిలోని జాల్బాయ్ తండా గ్రామశివారులో గల అమర్గడ్ క్షేత్ర సంత్‌సేవాలాల్, జగదాంబ అమ్మవారి ఆలయ సంరక్షక నూతన కమిటీని గ్రామ సర్పంచ్ సభవత్ అల్పతినాయక్ పెద్దల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. ఆలయకమిటీ అధ్యక్షుడుగా సభవత్ రమేష్, వైస్ చైర్మన్‌గా సభవత్ శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఆలయ సంరక్షణ బాధ్యతలు అప్పగించిన ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజ ధర్మ పరిరక్షణ కోసం సేవాలాల్ మహారాజ్ కృషిని ఆదర్శంగా తీసుకొని, ఆలయ అభివృద్ధికి, సమాజ హక్కులకై నిరంతరం పాటు పడతామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ పతి, రాందాస్, రమేష్, రవి, హరి, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, తిరుపతి, నిమ్మ, బాలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ...!

కాటారం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కేంద్రంలోని మంథని రోడ్డు వైపున గల ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల మేరకు కాటారం మండల కేంద్రానికి చెందిన ఓ ద్విచక్ర వాహనం మరో ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలు అయినట్లు విశ్వసనీయ సమాచారం. పెట్రోల్ బంక్ సమీపంలో వాహనాల రాకపోకలకు అడ్డుగా పెద్ద వాహనాలను నిలుపుతూ ఉండడంతో వచ్చి పోయే వాహనాలు అగుపించకపోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. స్థానికులు గమనించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తరలించినట్లు సమాచారం.

## రేపటి దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### -సింగరేణి జేఏసీ పిలుపు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రేపు జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి3 కృషి భవన్, వర్క్ షాప్, సిహెచ్‌పి తదితర ప్రాంతాల్లో జేఏసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్స్ నిర్వహించారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులు కట్టుబానిసలుగా మారుతారని, సింగరేణిని కాపాడుకోవడానికి కొత్త బొగ్గు గనులు కేటాయించాలని, డిపెండెంట్ ఉద్యోగాలు, సొంత ఇంటి పథకం, ఇన్కమ్ టాక్స్ రిఫండ్ మరియు కాంట్రాక్టు కార్మికుల వేతన సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. కేంద్రం దిగిరాకపోతే నిరవధిక సమ్మెకు సిద్ధమవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు వై.వి రావు, జిగురు రవీందర్, అన్నారావు, శాంసన్, సాంబశివరావు, మహేందర్, రాజసాగర్, సేగ్గం శంకర్, కుమారస్వామి, ఐఎన్‌టీయూసీ నేతలు కె. సత్యనారాయణ రెడ్డి, కె. రవీందర్, ఏ. రాజేశం, కనకయ్య, అశోక్, ప్రణయ్ భాస్కర; సిఐటియు నేతలు కె. ప్రవీణ్, వెంకన్న, మొగిలి, వినయ్, టీజీబీకేఎస్ నేతలు శ్రీనివాస రెడ్డి, తిరుపతి, సదయ్య, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదినం సందర్భంగా వివేక్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు పాటకుల మహేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో జవ్వాజి చంద్రమోళి,చింతమల్ల మహేందర్,పాటకుల నవీన్, అరుణ్,పాటకుల ప్రణయ్,సాయి చరణ్,నాగరాజు,శ్రీనివాస్, రాజేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 14న కరీంనగర్‌లో 'మాదిగ మహాశక్తి' సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ అమలు, రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా మాదిగ మహాశక్తి ఆధ్వర్యంలో ఈ నెల 14న (శనివారం) కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డులోని ప్రతిమ మల్టిప్లెక్స్‌లో ఉదయం 10.30 గంటలకు మహాసదస్సు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్యే డా. కవ్వం పల్లి సత్యనా రాయణ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. మాదిగలను అణగదొక్కే రాజకీయ శక్తులను ఎదిరించి, జనాభా దామాషా ప్రకారం అధికారాన్ని సాధించడమే ఈ సదస్సు ఉద్దేశ్యమని కోఆర్డినేటర్లు డా. రాజేందర్ ఆరెపల్లి, గజ్జెల స్వామి, నాగెల్లి దేవేందర్, బండ శ్రీనివాస్, ఆశంపల్లి నాగరాజు తెలిపారు. ఇది పార్టీలకతీతమైన ఆత్మాభిమాన కదలిక అని, సబ్బండ జాతులన్నీ ఏకమై సదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు.

## సబ్ జూనియర్స్ వాలీబాల్ సెలక్షన్ ట్రైల్స్‌లో ప్రతిభ ప్రదర్శన

కాటారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

కాటారం ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం క్రీడాకారులు సున్నం చరణ్, ఆర్. రోహిత్, సొర్లం రాంతేజ్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ వాలీబాల్ సెలక్షన్ ట్రైల్స్‌లో అసాధారణ ప్రతిభ కనబరిచారు. వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనారు. నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ వాలీబాల్ పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా గోల్డ్ మెడల్ సాధించింది. ఈ విజయంలో కాటారం ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం క్రీడాకారులు కీలక పాత్ర పోషించారు. బెస్ట్ ప్లేయర్ అవార్డు, జాతీయ స్థాయి ఎంపిక పోటీలలో సున్నం చరణ్‌కు బెస్ట్ ప్లేయర్ అవార్డు లభించింది. అంతేకాకుండా, చరణ్ మరియు సొర్లం రాంతేజ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనారు. కళాశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ డి. బలరాం, పీడీ కుడిమేత మహేందర్, పీఈటీ మంతని శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, డిప్యూటీ వార్డెన్ రాజబాబు మరియు ఉపాధ్యాయులు క్రీడాకారులపై హర్షం వ్యక్తం చేసి, భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.




## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో జిల్లా విద్యార్థుల అద్భుత ప్రదర్శన

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందనలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పెద్దపల్లి జిల్లా విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి జిల్లా కీర్తిని చాటారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రశంసించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8న వేములవాడలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే2026 పోటీల్లో పెద్దపల్లి జిల్లాకు చెందిన విద్యార్థులు పతకాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ముఖ్యంగా జూలపల్లి మండలం పెద్దాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని కొనియాడారు.కరాటే కట్టాస్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన సహస్రతో పాటు, సిల్వర్ మెడల్స్ సాధించిన ఎస్.డి. అహ్మద్, హర్షవర్ధన్, సాహితి, శివ వర్ధినిలను కలెక్టర్ అభినందించి, వారిని తీర్చిదిద్దిన కరాటే మాస్టర్ సంకెండ్ల లక్ష్మణ్‌ను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పతకాలు సాధించిన విజేతలు, కోచ్ మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.






## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, జనవరి 28, ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేయనున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ కోరారు. భూపాలపల్లి పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను ఏప్రిల్ 1 నుండి అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నందున, ఇందుకు వ్యతిరేకంగా పోరాట ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఈ కార్మిక వ్యతిరేక విధానాల వలన దేశంలోని సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఇతర రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సాధించుకున్న హక్కులను హరించి వేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కొత్త సంస్కరణలకు దారితీసిందని, ఈ విధానాలు కార్మిక కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఎందుకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న అఖిల భారత సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగిందని, ఈ సమ్మెను దేశంలోని కార్మిక వర్గం విజయవంతం చేయాలని చంద్రగిరి శంకర్ కోరారు.

## మండల ఆరె కుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి10, ప్రభాత వార్త:



మొగుళ్లపల్లి మండల ఆరె కులస్తుల ఆధ్వర్యంలో నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడు మోటే శ్రీధర్,ఉపాధ్యక్షులు ఖరాబు రాజయ్య, సాంబయ్య, ప్రధాన కార్యదర్శి కోరికల తిరుపతి, సహాయ కార్యదర్శి కౌడాగాని హేమంత్, కోశాధికారి లాండిగే శ్రీధర్, సలహాదారు వాడిజె అనిల్, ఎండి శీను, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్రబాటి తిరుపతిరావు,కార్యవర్గ సభ్యులు ఇటుకల విజయ్, రామారావు, కౌడాగాని శ్రీనివాస్, కుటుంబ నాగేశ్వరరావు, అంరగొండ సాంబరావు ఎన్నుకోవడం జరిగింది. మాజీ అధ్యక్షుడు జమలాపురం లక్ష్మణరావు, కరాబు మలాల్ రావు, మోటే ధర్మారావు, ఎడ్డె వెంకటేశ్వరరావు, మరియు సర్పంచులు, వార్డు మెంబర్లు, ఆరెకుల బంధువులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ ప్రమాదంతో పూజ సామాగ్రి దుకాణం దగ్ధం

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



భూపాలపల్లి జిల్లా కేంద్రం గణేష్ చౌక్ లో జంగేడు కు చెందిన బుక్క కులస్తులకు చెందిన మహేశ్వర పూజ స్టోర్ మంగళవారం తెల్లవారు జామున షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బ్లూ కోర్ట్ పోలీసులు జిల్లా కేంద్రంలో పెట్రోలింగ్ చేస్తుండగా పూజ స్టోర్ షార్ట్ సర్క్యూట్ ను గ్రహించి ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వగా వెంటనే వచ్చి మంటలు ఆర్పే ప్రక్రియ చేపట్టారు అంతలోపే పూజ స్టోర్ లోని వస్తువులు సామాన్లు, ఫర్నిచర్ దాదాపు 20 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని పూజ స్టోర్ యజమాని వైద్య రవీందర్, మహేష్ తెలిపారు.. బాధిత యజమానిని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య, దేవన్ వారిని పరామర్శించి ప్రభుత్వ తరపున ఆదుకుంటామని తెలిపారు.

# ఆస్తికోసం కరెంట్ షాక్ ఇచ్చి అత్తను చంపిన అల్లుడు

**గార్ల,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**

ఆస్తికోసం సొంత భార్య తల్లినే అల్లుడు కరెంట్ షాక్ ఇచ్చి చంపిన విషాదకర సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సీతంపేట పంచాయతీ మంగళతండాలో బానోత్ రాజేష్ అనే వ్యక్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు సమీపంలోని బేతాలంపాడుకు చెందిన తన అత్త-మామలు ధరావత్ రాందాస్-కౌసల్య లను సొంతగ్రామం మంగళతండాకు పిలిపించుకున్నాడు. ఇటీవల తన అన్నకు రెండో వివాహం చేశారు. దీంతో తన అన్న ఆస్తి తనకు దక్కకుండా అన్నకు రెండో పెళ్లి చేశారని పగ పెంచుకొని ఇంటికి వచ్చిన వారికి మద్యం త్రాగించి మంగళవారం తెల్లవారుజామున 3గంటల సమయంలో నిందితుడు రాజేష్ ముందుగా మామ రాందాస్‌కు కరెంట్ షాక్ ఇవ్వగా స్పృహ కోల్పోగా చనిపోయినట్లు భావించి తర్వాత అత్త కౌలస్యకు కరెంట్ షాక్ ఇవ్వడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది.



అలజడిని గమనించిన రాజేష్ వదిన అంజలి, బార్య జ్యోతిలు రాజేష్‌ను అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిపై కత్తితో దాడిచేయగా వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్పృహ తప్పిపోయిన మామ రాందాస్‌ను ఆసుపత్రికి తరలించారు. కాగా సమాచారం అందుకున్న డిఎస్పి తిరుపతిరావు, గార్ల,బయ్యారం సీఐ రవీందర్‌రావు, ఎస్సై సాయికుమార్‌లు ఘటనా స్థలానికి చేరుకొని పోలీస్ బలగాలతో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లో

**గార్ల,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**



మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డీ.రాజు అన్నారు. మంగళవారం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజు పాల్గొని మాట్లాడుతూ వ్యర్థమైన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన మన ఆరోగ్య సమస్యలను మనమే కొనితెచ్చుకుంటున్నామన్నారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల పాలై ఉన్న ఆస్తి మొత్తం ఖర్చుచేయాల్సి వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య సంరక్షణ చర్యలు పాటించాలని ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో చార్లీ, పున్నంచందర్, రాజేష్, సుందరయ్య, వీరన్న, రామకోటేశ్వర్‌రావు, స్వరూపరాణి, మేఘన, అనూష, లావణ్య, సిబ్బంది పద్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సుదీర్ఘ ప్రయాణం పుస్తకావిష్కరణ

**బయ్యారం,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**

మండలంలోని వెంకట్రాంపురం దొరన్న స్మారక భవన్‌లో ప్రగతిశీల మహిళా సంఘం మండల అధ్యక్షురాలు బొల్లం సోమక్క అధ్యక్షతన మహిళా చట్టాల అనుభవాలు న్యాయం కోసం సుదీర్ఘ ప్రయాణం పుస్తకాన్ని సోమవారం పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊకె పద్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు మహిళలపై దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, వీటిని నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నారని మండిపడ్డారు. మహిళలకు ఎన్ని చట్టాలు ఉన్నా అందని ద్రాక్షలాగానే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికి దేశంలో దళిత, అణగారిన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని జీవించే హక్కును కూడా హరించేవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలందరూ ఐక్యంగా నడుబిగించి స్త్రీ వివక్షతలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, వెంకటమ్మ, విజయ, పద్మ, సుజాత, అండమ్మ, ఉపేంద్ర, పూలమ్మ, ఉపేంద్ర, నర్సమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## నేడే పోలింగ్

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ,తొర్రూరు, కేసముద్రం మున్సిపాలిటిల్లో నేడు నేడు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం మహబూబాబాద్ డిగ్రీ కళాశాలలో, డోర్నకల్ నిర్మల హైస్కూల్ రైల్వే హాస్పిటల్, కేసముద్రం ఏఎంసి మార్కెట్, తొర్రూరులో ఆర్యభట్ట హైస్కూల్, మరిపెడ సెయింట్ అగస్టిన్ హైస్కూల్‌లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి ఎన్నికల సామాగ్రిని పోలింగ్ సిబ్బంది తీసుకెళ్లారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా శ్యాం ప్రసాద్ లాల్, వ్యయ పరిశీలకులు జి.శ్రీనివాస్, ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు స్వయంగా పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు.

## బాధిత కుటుంబానికి సహాయం

**బయ్యారం,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రం ఐదవ వార్డులోని మబ్బు వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని కుటుంబాన్ని ఐదవ వార్డు సభ్యులు కత్తి రమేష్ రాజా పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి తనవంతు సాయంగా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఇస్లావత్ లాలు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీధర్, పోతురాజు విజయ్‌రాజు, కందిపాటి నాగరాజు, మబ్బు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పూజ సామాగ్రి దుకాణదారుడికి వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలో మంగళవారం షార్ట్ సర్క్యూట్తో పూజా సామాగ్రి దుకాణం పూర్తిగా ధ్వంసమైన విషయం తెలుసుకున్న కిరాణా వర్తక సంఘం నాయకులు అధ్యక్షుడు పరశురాం ఆధ్వర్యంలో వెంటనే బాధితుడు వైద్య రవీందర్ కు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించుకొని వారికి అందించారు.. ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్న సభ్యులకు పలువురు అభినందనలు తెలియజేశారు..

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్

**బయ్యారం,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రంలోని గాంధీసెంటర్ క్రీడామైదానంలో ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ మూడు జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలను సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ రిబ్బన్ కట్‌చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని క్రీడల వలన యువతలో పట్టుదల, జీవితంలో ఉన్నత స్థాయి క్రీడాకారులుగా ఎదుగుదలకి ఉపయోగపడుతుందని అన్నారు. క్రీడాకారులకు ఎప్పుడు వెన్నుదన్నుగా ఉంటానని తెలిపారు. ఉప సర్పంచ్ ఏనుగుల ఉమ, నాయిని శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, జిల్లా కిసాన్‌సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు, వార్డు సభ్యురాలు పెద్దినేని శాంత, బట్టు ఉమ, భవాని, సత్తిబాబు, సూర్య నారాయణ, వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలి

**-మహాశివరాత్రి ఏర్పాట్లపై ఆర్డీవో కృష్ణవేణి సమీక్ష**

**కురవి/మహబూబాబాద్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలకేంద్రంలోని వీరభద్రస్వామి ఆలయంలో ఈ నెల 14నుండి మార్చి 1 వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని ఆర్డీవో కృష్ణవేణి అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయణ సంబందిత అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో శానిటేషన్, త్రాగునీరు, రవాణా సదుపాయం, విద్యుత్ అలంకరణ, వైద్య సదుపాయం, శాంతిభద్రతల రక్షణ తదితర అంశాలపై సంబందిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మహాశివరాత్రి కార్యక్రమాలు ముగిసే వరకు పూర్తిస్థాయిలో విధులు నిర్వహించాలని, శానిటేషన్ విభాగంలో ఎనిమిది సెక్టార్లుగా విభజించి షిఫ్ట్‌ల వారిగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మూడు వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి నిత్యం భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని, త్రాగునీరు, విద్యుత్ ఆటంకాలు లేకుండా నిరంతరం అందించాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా సంబందిత విభాగాలు సమన్వయంతో కలసి పనిచేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారిని స్వరూప, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, తహశీల్దారు విజయ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరబాబు, వైద్యాధికారి విరాజిత, ఎక్సైజ్ ఎస్సై మౌనిక, ఆర్.ఐ రవి తదితరులు పాల్గొన్నారు.



## బోధనలో మెరిసిన విజ్ఞాన్ విద్యార్థులు

ఇనుగుర్తి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

విజ్ఞాన్ విద్యార్థులు భోదనలో మెరిశారు. చక్కటి ప్రతిభ కనబరుస్తూ.. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి అందరి మన్ననలు పొందారు..



మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో మంగళవారం నాడు "స్వయం పరిపాలనా దినోత్సవం" ను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ గంజి అర్చన రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించడం వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎం.డి అఫాన్, ఎంఈఓ గా ముల్క యగ్నేష్, ప్రిన్సిపాల్ గా కాయితోజు మహోన్నత్, వ్యాయామ ఉపాధ్యాయునిగా కొనకటి అభినవ్ వ్యవహరించగా, బోధనలో మంచి నైపుణ్యం కనబరిచిన దేవులపల్లి క్రితిక్, గుండెబోయిన శ్రీవల్లి కి బహుమతులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ముగిసిన కబడ్డీ పోటీలు

**యువత క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి**

**సర్పంచ్ చెడుపాక సుజాత**

ఇనుగుర్తి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

యువత క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సర్పంచ్ చెడుపాక సుజాత యాకన్న అన్నారు. ఈ క్రమంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్న నాగారంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి ఆలేరు టీం కైవసం చేసుకోగా.. ద్వితీయ బహుమతి గుర్మిళ్ళ టీంకు తృతీయ బహుమతి, బ్రాహ్మణ కొత్తపల్లి టీంకు, 4వ బహుమతి జేఎన్ఎస్ హనుమకొండ టీం లు గెలుచుకున్నారు. వీరికి మెమొంటోలు మరియు నగదు బహుమతులను ముఖ్య అతిథులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రదర్శనలు చేసి విజేతలగా నిలిచిన వారికి ప్రైజులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుమ్మనపల్లి సతీష్, టోర్నమెంట్ నిర్వాహకులు బైరు శ్రీనివాస్, వార్డు సభ్యులు మునిగంటి సరిత రాజు, ముత్యాల సోమక్క వెంకన్న, గుండాల మంగమ్మ ధర్మయ్య, చెడుపాక అలివేలు వెంకన్న, బైరు వెంకన్న, నిడిగంటి చంద్రమోళి,బైరు వినయ్ గౌడ్, వై. శ్రీనివాస్ యాదవ్, చెడపాక సురేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, క్రీడా నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పొదుపు అలవరుచుకోవాలి

ఇనుగుర్తి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

విద్యార్థులు పొదుపు అలవరుచుకోవాలని, క్షేత్ర పర్యటనల ద్వారానే విషయావగాహన మెరుగుపడుతుందని వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య అన్నారు. మంగళవారం నాడు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా స్థానిక ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు (ఐవోబీ) ని సందర్శించారు. బ్యాంకు మేనేజర్ మరియు సిబ్బందితో మాట్లాడారు. వారి పని విధానాలను గమనించి బ్యాకులో ఉపయోగించే పరికరాలను, లావాదేవీలకు ఉపయోగించే ముఖ్యమైన పేపర్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బ్యాంకు పరమైన అనేక సందేహాలను మేనేజర్ ను అడిగి వారి నుండి కావాల్సిన సమాచారం పొందారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ.. చదువుతోపాటు సామాజికపరమైన, సృజనాత్మకమైన అనేక కార్యక్రమాలను నిర్వహించడం వల్ల పిల్లలలో వినూత్న ఆలోచనలు కల్గుతాయని, విషయావగాహన మెరుగుపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను బ్యాంకు మేనేజర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాల్లు రజిని, సులోచన, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు పోలింగ్

## పోలింగ్ కు సర్వం సిద్ధం..

హన్మకొండ బ్యూరో. ఫిబ్రవరి 10(ప్రభాత వార్త)

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పురపాలక ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. జిల్లాలోని పరకాల, నర్సంపేట, వరదన్నపేట పురపాలక సంఘంలోని అన్ని వార్డులకు బుధవారం పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు హనుమకొండ, వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం పరకాల లోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ కోసం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద పోలింగ్ మెటీరియల్ తీసుకొని సరి చూసుకుంటున్న ఎన్నికల సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఎంతమంది పిఓలు, ఏపీవోలు ఓపివోలు, మైక్రో అబ్జర్వర్లు హాజరు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపునకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ సంబంధించిన ఏర్పాట్లను గురించి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ప్రొజెక్టర్ స్క్రీన్ పెట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డు స్థానాలకు 44 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పోలింగ్ సామగ్రితో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బస్సులలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్, టిపిఓ సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం పరిశీలించారు. వర్ధన్నపేట ఎన్నికలకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో, నర్సంపేట మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలు సజావుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రతి బ్యాలెట్ బండిల్ పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా, ఎన్నికల సంఘం నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తూ, చెక్లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సామగ్రి అందిందా లేదా జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరేలా పర్యవేక్షించాల్సిన బాధ్యఅధికారులకు అప్పగించారు. అలాగే, పోలింగ్ సామగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో వర్ధన్నపేట, నర్సంపేట లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హరిత పోలింగ్, వ్యర్థాలను రియూజ్ చేస్తూ ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలకు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం జిల్లాలో జరగనున్న వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువైందని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విలువైన తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. నర్సంపేటలో 60, వర్ధన్నపేటలో 20 మొత్తం 80 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్ధన్నపేటలో సుమారు 10 వేల మంది, నర్సంపేటలో సుమారు 40 వేల మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. పోలింగ్ శాతాన్ని పెంచే లక్ష్యంతో నర్సంపేటలో 2, వర్ధన్నపేటలో 2 ప్రత్యేక పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఒకటి గ్రీన్ పోలింగ్ బూత్ కాగా, మరొకటి మున్సిపాలిటీ పరిధిలోని సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాటు.చేసినట్లు చెప్పారు.అదేవిధంగా ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ పోలింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పర్యవేక్షించేందుకు వాహనాలను సిద్ధం చేశామని, పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించడానికి ఓటర్లు, అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీఓ సుమా, డిబిసిడిఓ పుష్పలత, మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపిడిఓ వెంకట రమణ, సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు

## తొర్రూరు వార్త

## గామాల అభివృద్దే కాంగ్రేస్ లక్ష్యం

**సీసీ రోడ్ల ప్రారంభంలో సర్పంచ్ మీటు నాయక్**

ఇనుగుర్తి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

గ్రామాలను అభివృద్ధి చేసుకోవడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమని రాము తండా సర్పంచ్ మీటు నాయక్ అన్నారు. ఈ సందర్బంగా గ్రామంలో



సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రధాన వీధుల్లో గత ప్రభుత్వం రోడ్లు వేయకుండా విస్మరించిందని, ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదని, అలాంటి వీధులను గుర్తించి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ల సహకారంతో నిధులు కేటాయించేలా చొరవ తీసుకుని నాణ్యత ఎక్కడా లోపించకుండా రోడ్లను వేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బానోతు కవిత, లకావత్ రమేష్, బానోతు రమేష్, లకావత్ రమేష్, తండా వాసులు లకావత్ కోక్య, బానోతు లోక్య, బానోతు నాగ్య, బానోతు మేన, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయికేసులో ముద్దాయికి 10 ఏళ్లజైలుశిక్ష, రూ.లక్షజరిమానా

కాజీపేట్ ఫిబ్రవరి10(ప్రభాత వార్త)

కాజీపేట జి.ఆర్.పి ఎస్.ఐ వారి సిబ్బందితో ప్లాట్ఫారంపై తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి కనిపించగా అట్టి వ్యక్తిని పట్టుకొన విచారించగా అతని పేరు దొందేటి. రామాంజనేయులు,తండ్రి వెంకటనాయుడు,40 సంవత్సరాలు, కమ్మ కులానికి చెందిన వాడు వృత్తి వ్యవసాయం గ్రామం చిన్నపల్లె తాడిపల్లి మండలం, అనతపూర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ అని తన వద్ద ఉన్న రెండు బ్యాగులలో 28kg గంజాయి రవాణా చేస్తున్నట్లుగా తెలిసినది వెంటనే అప్పటి ఎస్సై దయాకర్, కేసు వివరాలు తేదీ 24092016 రోజున కేసు నమోదు చేయగా సీఐ, మధుసూదన్ కేసు దర్యాప్తు చేపట్టి అతనిని రిమాండ్ కు తరలించారు, తదుపరి సిఐ,స్వామి కోర్టులో అభియోపత్రం దాఖలు చేశారు. ఇట్టి కేసులో ప్రస్తుతం ఉన్న సీఐ,వి.నరేష్ ఆధ్వర్యంలో ఎస్సై,ఎం.అభినవ్ అతని సిబ్బంది, పిసి శ్రీపతి తగిన సమయంలో తగిన సాక్షులను కోర్టులో హాజరు పరచగా పి.పి రాజమళరెడ్డి కేసు ని వాదించగా కేసువిచారణలో నిందితుడి పై నేరారోపణలు,రుజువుకావడంతోగంజాయి కేసులో ముద్దాయికి 10 ఏళ్లజైలుశిక్ష, రూ.లక్షజరిమానా విధిస్తూ స్పెషల్ సెషన్స్ ఫర్ ఎన్ డి పి ఎస్ కం అడిషనల్ సెషన్స్ జడ్జి అండ్ జడ్జి హనుమకొండ బి.అపర్ణాదేవి తీర్పునిచ్చారు.

## ముదిమాణిక్యంలో ఆర్థిక అక్షరాస్యత సదస్సు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశానుసారం తేదీ 9 ఫిబ్రవరి 2026 నుండి 13 ఫిబ్రవరి 2026 వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఫైనాన్షియల్ లిటరసీ వీక్ లో భాగంగా ముదిమాణిక్యంలో మంగళవారం రోజున కేవైసీ పట్ల ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముల్కనూర్ బ్రాంచ్ మేనేజర్ అరుణ్మాట్లాడుతూ కేవైసీ ని అప్డేట్ చేయడం, సికేవైసీ, మనీ మ్యూల్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా తెలియని లింకులతో కేవైసీ చేయవద్దని, సులభంగా వచ్చే డబ్బు కోసం తీసుకునే రిస్క్ ఎప్పుడూ లాభదాయకం కాదు అని సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఎల్లయ్య

*గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) జిల్లా అధ్యక్షుడిగా



గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన బోడ ఎల్లయ్యమాదిగ నియామకమయ్యారు. ఈమేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ నియామక ఉత్తర్వులను ఎల్లయ్యకు మంగళవారం అందజేసారు. జిల్లా అధ్యక్షుడిగా తన నియామకానికి సహకరించిన స్టేట్ వర్కింగ్ ప్రసిడెంట్ కేదాసి మోహన్, రాష్ట్ర కార్యదర్శి కొండ్ర ఎల్లయ్యలతో పాటు పలువురు సంఘ నాయకులకు బోడ ఎల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## డిసిసి అధ్యక్షురాలి జన్మదిన వేడుక

*గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు భూక్య ఉమానాయక్ జన్మదిన వేడుకను



డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు స్థానిక గ్రామపంచాయతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బర్త్‌డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, గూడూరు సర్పంచ్ వాంకుడోతు సునిత, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డితో పాటు రాసమల్ల యాకయ్య, ఎండి రసూల్, శివరాత్రి సంపత్, మాదాసు రమేష్, సూర గంగయ్య, శ్రీను, డాక్టర్ ఓర్సు రాజేందర్, బుర్ర జోగయ్య, పొన్నం వెంకన్న, ఊట్ల రాజేష్, మనోజ్, మధు, దేవేందర్ పాల్గొన్నారు.

## సేవికా సమితి వితరణ

*గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

రాష్ట్ర సేవికా సమితి గూడూరు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న



నారాయణ సేవలో భాగంగా నిరుపేద కుటుంబాల వారికి గత కొంత కాలంగా పలు విధాలుగా సాయపడుతున్నారు. ఈ క్రమంలో పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన మూల భారతమ్మ, చెవుబోతుల సూర్యనారాయణ కుటుంబాలకు రెండు మాసాలుగా ప్రతి నెల నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేస్తున్నారు. ఈమేరకు మంగళవారం కూడా ఆయా కుటుంబాల వారికి సేవికాసమితి ప్రతినిధులు ఈ సాయాన్ని అందజేసారు. కార్యక్రమంలో పింగిలి స్వరూప, ఇనుముల స్వాతి, ముక్తవరం అరుణ, ఆర్ శ్రీలత, హంసావత్ త్రివేణి, ఎన్ స్వప్న, దేవిక పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

*గూడూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మండలంలోని దామరవంచ గ్రామానికి చెందిన సీనియర్ వ్యాపారి జూలూరు లక్ష్మీనారాయణ ఇటీవల మృతి చెందగా డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ మంగళారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్ వాంకుడోతు సునిత, కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, డాక్టర్ ఓర్సు రాజేందర్, ఊట్ల రాజేష్ పాల్గొన్నారు.



## ఓటరు చైతన్య అవగాహన ర్యాలీ

*కేసముద్రం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

కేసముద్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు మంగళవారం ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సందర్భంగా విద్యార్థులు "ఓటు మన హక్కు – మన బాధ్యత",




"నిజాయితీగా ఓటు వేయండి", "ప్రలోభాలకు లోనుకాకండి" వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటరి పాత్ర ఎంత కీలకమో వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా లభించిన ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థలో గొప్ప ఆయుధంలాంటిదని, ప్రతి పౌరుడు తన ఓటు విలువను గుర్తించి, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, సమాజ అభివృద్ధికి దోహదపడే సరైన నాయకుణ్ని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లైన్ క్లియరెన్స్ పనుల్లో అదుపు తప్పిన వైనం...!

### చెట్టు కొమ్మ పడి ఇబ్రహీం బస్వన్తలకు తీవ్ర గాయాలు...

*మహదేవ్‌పూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

లైన్ క్లియరెన్స్ పనుల్లో చెట్లు నరకుతున్న క్రమంలో అదుపు తప్పి పడిన చెట్టు కారణంగా లైన్‌మెన్ ఇబ్రహీం బస్వన్ మహాదేవపూర్ మండలం సూరారంలో తీవ్ర గాయాలతో ఆసుపత్రికి చేరాడు. స్థానికంగా సంచలనం సృష్టించిన ఈ ప్రమాదం మహదేవపూర్ మండలంలో జరిగింది. చెట్లు మిషన్ సహాయంతో లైన్ క్లియరెన్స్ నెక్సస్ పనుల్లో భాగంగా పని చేస్తున్నప్పుడు ఘటన జరిగింది. చెట్టు నరకుతున్న సమయంలో అదుపు తప్పి ఇబ్రహీం తలపై పడి తీవ్ర గాయాలు పాలయ్యాడు. ప్రమాదానికి సంభవించిన వెంటనే సహోద్యోగులు ఆయనను మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు ఆయన పరిస్థితి తీవ్రంగా ఉందని నిర్ధారించి, గోదావరిఖని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఇబ్రహీం చికిత్స పొందుతున్నాడు. సంఘటనపై స్థానిక అధికారులు దర్యాప్తు చేపడుతున్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్...

*జమ్మికుంట/హుజురాబాద్ ప్రభాతవార్త:*

హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్ మున్సిపాలిటీ లోని దమ్మక్కపేట చెందిన సీనియర్ నాయుడు రవీందర్ రెడ్డి మరియు అతని సతీమణి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..బీజేపీ ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైందని, ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణ రైతులకు కనీసం యూరియా కూడా అందించలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై అన్ని వర్గాల ప్రజలు విసుగుతో ఉన్నారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా తీళిళీ పార్టీ తన ఆధిపత్యాన్ని కొనసాగించిందని గుర్తుచేశారు.




## కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటం

*కొత్తగూడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



ప్రతి కార్యకర్తను, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ అన్నారు. మండల కేంద్రంలోని బూర్గుంపు కాలనీకి చెందినచింత పాపయ్య తల్లి చింత మల్లమ్మ ఇటీవల మృతి చెందగా సర్పంచ్ భాగ్యమ్మమంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సర్పంచ్ వెంట వార్డు మెంబర్లు కంగాల నాగేశ్వరరావు, మిడతపల్లి నాగలక్ష్మి ‌మ్మ, గ్రామ పెద్దలు మల్లెల బాబు( నరసయ్య ), సిద్దబోయిన కన్నయ్య, కంగాల నారాయణ, మిడతపెల్లి యాకయ్య, గట్టి నరేష్, అల్నె సాంబయ్య, గ్రామ పెద్దలు, కాకతీయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పిఆర్సీ అమలు చేయాలి

*కొత్తగూడ, ఫిబ్రవరి10, ప్రభాతవార్త*

పి ఆర్ సి ని అమలు చేయాలనీ డీ టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల శాఖ సర్వసభ్య



సమావేశంను ఎం పీ యు పీ ఎస్ లో చాట్ల పొట్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి వాసం ప్రభాకర్ వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను చెల్లించాలని, పిఆర్సి నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని ప్రభుత్వ విద్యారంగానికి 30 శాతం నిధులను రాబోయే బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ఎన్నికల అధికారి జిల్లా ఉపాధ్యక్షులు ఈసాల. లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ, జిల్లా, పరిషత్ మండల పరిషత్ పాఠశాలలో చదివే విద్యార్థులకు సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని అనుసరించి ఉదయం పూట అల్పాహారం సాయంకాలం స్నాక్స్ ను అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చాట పొట్టయ్య అధ్యక్షులుగా జాటోత్. జుమ్మెలాల్ ప్రధాన కార్యదర్శిగా ఉపాధ్యక్షులుగా ఎన్ .కృష్ణమోహన్ ఈ. ప్రమీల ఏ. కోటేశ్వర్ కార్యదర్శులుగా డి .సుధాకర్ ఈ. ఎలేంద్ర, డి దశరథ్ కుమార్,ఎం.డి. పాషా మియా జిల్లా కౌన్సిలర్ గా న ఎన్ .భాస్కర్ డి .సరస్వతి ఎల్ రమేష్ వి. ప్రభాకర్ ఆడిట్ కమిటీ కన్వీనర్ గా యాప.బ్రహ్మయ్య సభ్యులుగా ఏం రాజ్ కుమార్ బి రమేష్ సభ్యులుగా ఎం సుమన్ బి సరియా ఓ రవి డి వెంకన్న లను ఎన్నుకున్నారు.

## పోలింగ్ నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు

### -జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

**మహబూబాబాద్ క్రైమ్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమావళికి లోబడి ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ రోజు మాత్రమే కాకుండా పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్స్‌కు చేరేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించే చిన్న సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్ల తదితర వస్తువులు తీసుకెళ్లడం పూర్తిగా నిషేదమని, పోలింగ్ కేంద్రాల్లో 100,200మీటర్ల పరిధిలో అనాధికార వ్యక్తులు ఉండకూడదని నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు జరుగుతున్న అన్ని మున్సిపాలిటిల్లో బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమల్లో ఉంటుందని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ శబరీష్ కోరారు.

## ధర్మసాగర్ జెడ్‌పీహెచ్ఎస్ బాలికల పాఠశాల సందర్శించిన సర్పంచ్ జ్యోతి

**ధర్మసాగర్ ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త ):**

ధర్మసాగర్ గ్రామంలోని జెడ్‌పీహెచ్ఎస్ బాలికల పాఠశాలను గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యా బోధన పాఠశాల నిర్వహణపై వివరాలు సేకరించారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన సర్పంచ్ జ్యోతి స్వయంగా భోజనాన్ని తిని రుచి చూశారు. భోజనం నాణ్యతతో పాటు పరిశుభ్రత సంతృప్తికరంగా ఉందని తెలిపారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలు బాగున్నాయని విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నారని ఆమె ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ వ్యాన్ దగ్ధంపై బీజేపీ నాయకుల మండిపాటు

### స్కూల్ యజమాన్యం నిరక్ష్యంతోనే అగ్ని ప్రమాదం అని ఆరోపణ

### దగ్ధమైన స్కూల్ వ్యాన్ ను సందర్శించిన బిజెపి నాయకుల బృందం

**చిట్యాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**



మండలంలోని చల్లగరిగ రైసింగ్ సన్ స్కూల్ యాజమాన్యం నిరక్ష్యం మూలంగానే స్కూల్ వ్యాన్ దగ్ధమైందని బిజెపి నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైన వ్యాన్ ను బిజెపి మండల నాయకుల బృందం మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు స్కూల్



యాజమాన్యాలు ఫిట్ నెస్ లేని వ్యాన్‌ల ను నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. రాజకీయ పలుకుబడితో స్కూల్ యాజమాన్యాలు ఆర్టీఏ అధికారులతో కుమ్మక్కై దొంగ చాటుగా ఫిట్ నెస్ ధ్రువపత్రాలను పొందుతున్నారని ఆరోపణలు గుప్పించారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన ఆర్టీఏ, జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు వ్యాన్‌ల ఫిట్ నెస్ ను సక్రమంగా తనిఖీ చేయకుండా చోద్యం చూస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. చల్లగారిగ స్కూల్ వ్యాన్ అతి భయంకరంగా కాలిపోవడంపై సంబంధిత శాఖ అధికారులు నేటికీ విచారణ చేపట్టకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నప్పటికీ , ప్రైవేట్ పాఠశాలల మోసపూరిత ప్రకటనలను నమ్మి తల్లిదండ్రులు విద్యార్థుల ను ప్రైవేట్ పాఠశాలలకు వ్యాన్ లలో పంపిస్తున్నట్లు చెప్పారు. ఫిట్నెస్ లేని వ్యాన్ ల మూలంగా విద్యార్థుల భవిష్యత్తు బుగ్గిపాలు అయ్యే ప్రమాదాలు గోచరిస్తున్నాయని మండి పడుతున్నారు. అధిక ఫీజులను వసూలు చేస్తూ సుదూర ప్రాంతాల నుండి ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు వ్యాన్లలో విద్యార్థులను తరలిస్తూ ప్రమాదాలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూకల్ వద్ద జరిగిన వ్యాన్ దగ్ధం సంఘటన తమను కలచి వేసిందని పేర్కొన్నారు. డ్రైవర్ అప్రమత్తత లేకపోతే, భారీ మూల్యం జరిగేదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నడుస్తున్న వ్యాన్ ల ఫిట్ నెస్ పై అనేక అనుమానాలు ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, జిల్లా మండల విద్యాశాఖ అధికారులు స్పందించి, వ్యాన్ ల ఫిట్ నెస్ పై విచారణ చేపట్టి విద్యార్థులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గజనాల రవీందర్, మైదం శ్రీకాంత్, నాయకులు మణికుమార్, సదానందం, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంగయ్య పల్లి పంచాయతీకి మంత్రివర్గం

### ఒక్కో వార్డ్ మెంబర్‌కు ఒక్కో శాఖ కేటాయింపు

### గ్రామ అభివృద్ధి చేసేందుకు వినూత్న ప్రయోగం

**రేగొండ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**



సర్పంచ్ జమలాపురం మోహన్ రావు



పైండ్ల శ్రావణ్ ఉపసర్పంచ్ పారిశుద్ధం మరియు తడి పొడి చెత్త సేకరణ



బండి రజిత 1వ వార్డు హౌసింగ్ మరియు పెన్షన్స్



కొడారి ప్రశాంత్ 2వ వార్డు వన మహోత్సవం మరియు ఉపాధి హామీ



వంగ నాగరాజు 3వ వార్డు త్రాగునీరు



కాంతల జ్యోతి 4వ వార్డు రెవెన్యూ శాఖ



బింగి తిరుపతి 6వ వార్డు విద్యుత్ శాఖ మరియు వీధి దిపల నిర్వహన



కజుబోజు విజయ 7వ వార్డు స్త్రీ శిశు సంక్షేమ శాఖ



బిక్కినేని మణెమ్మ 8వ వార్డు వైద్య ఆరోగ్యశాఖ



చిలువేరు తిరుపతి 9వ వార్డు వ్యవసాయ శాఖ



పసుల అశోక్ 10వ వార్డు విద్యాశాఖ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం వినూత్న ప్రయోగం చేసింది. ఒక్కో వార్డు మెంబర్ కు ఒక్కో శాఖ కేటాయించుకున్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి జీవిత ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టాలని సర్పంచ్ జమలాపురం మోహన్ రావు తో పాటు వార్డు సభ్యులంతా తీర్మానం చేసుకున్నారు. సర్పంచ్ కి శాసన నిర్వహణ శాఖ తో పాటు కొన్ని ప్రత్యేక శాఖలను కేటాయించారు. పాలకవర్గం అంటే సర్పంచ్ ఒక్కరే కాదని వార్డు సభ్యులందరూ సమాన బాధ్యతలతో పనిచేయాలనే దృక్పథంతో సర్పంచ్ జమలాపురం మోహన్ రావు గ్రామ కేబినెట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రంగయ్యపల్లి గ్రామపంచాయతీ గత సంవత్సరం అవార్డులలో రాష్ట్రస్థాయిలో 16వ స్థానంలో నిలిచింది. ఈ సంవత్సరం జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామని సర్పంచ్ జమలాపురం మోహన్ రావు తో పాటు వార్డ్ సభ్యులు తెలిపారు. ప్రజల భాగస్వామ్యం, అధికారుల సహకారం, సలహాలు, సూచనలతో ఆ ద ం ్శ గ్రామంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని సర్పంచ్ మోహన్ రావు స్పష్టం చేశారు. వికేంద్రీకరణ ద్వారా అధికారం బాధ్యతలు ఒకచోటే కాకుండా వార్డు సభ్యులందరూ కూడా బాధ్యతగా మెరుగైన సేవలు అందించాలని సదుద్దేశంతో వివిధ ముఖ్యమైన శాఖలను కేటాయించడం జరిగింది అని వారు తెలిపారు. గ్రామంలో తడి పొడి చెత్త సేకరణ చేసి వర్మి కంపోస్ట్ తయారు చేస్తూ ఐదు కిలోల వర్మీ కంపోస్టును 50 రూపాయలకు అమ్మకం చేపడుతూ ఆదాయాన్ని పొందుతున్నామని తెలిపారు. గ్రామంలో వ్యవసాయదారులు వర్మి కంపోస్ట్ కొనుగోలు చేసి రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి భూసారాన్ని పెంచుతూ మంచి దిగుబడి పొందుతున్నారని అన్నారు. పారిశుద్ధం, తడి పొడి చెత్త సేకరణ శాఖ కు ఉప సర్పంచ్ పైండ్ల శ్రావణ కు కేటాయించారు. హౌసింగ్, పెన్షన్ శాఖకు ఒకటో వార్డు సభ్య రాలు బండి రజిత, వన మహోత్సవం, ఉపాధి హామీ శాఖకు రెండవ వార్డు సభ్యులు కొడారి ప్రశాంత్ కు, త్రాగునీరు సరఫరా శాఖకు మూడో వార్డు సభ్యులు వంగ నాగరాజుకు, రెవెన్యూ శాఖకు నాలుగో వార్డు సభ్యురాలు కాంతాల జ్యోతి, విద్యుత్, వీధి దీపాల నిర్వహణ శాఖకు ఆరో వార్డు సభ్యులు బింగి తిరుపతి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కు కజు బోజు విజయ, వైద్య ఆరోగ్యశాఖకు 8వ వార్డు సభ్యురాలు బిక్కినేని మణెమ్మ, వ్యవసాయ శాఖకు 9వ వార్డు సభ్యులు చిలువేరు తిరుపతి, విద్యాశాఖ పదవ వార్డు సభ్యులు పసుల అశోక్ లకు కేటాయించినట్లు సర్పంచ్ మోహన్ రావు తెలిపారు.



## ఆదర్శనగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కొయ్యన దుర్గారావు పుట్టినరోజు వేడుకలు

ఫిబ్రవరి 10, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్



:ఆదర్శనగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రిటైర్డ్ రైల్వే చీఫ్ ట్రైన్ మేనేజర్, ఆదర్శనగర్ పార్కు అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కొయ్యన దుర్గారావు పుట్టినరోజు వేడుకలు ఆదర్శనగర్ పార్కులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్క్ వాకర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ శ్రీ కొయ్యన దుర్గారావు 65వ పుట్టినరోజు ను మంగళవార రిటైర్డ్ రైల్వే ఎస్ అండ్ టి సన్యాసి ఆయనతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్స్ నందినాడ కొండలరావు , భీశెట్టి గణేష్ బాబు, కొనతల రామకృష్ణ, ఆదర్శనగర్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్స్ కె ఎస్ ఎస్ ఎస్ వి ప్రసాద్ బాబు, ఎం.వి రావు, జాయింట్ సెక్రటరీ కరణం త్రిమూర్తులు, రిటైర్డ్ రైల్వే ఎల్ పి నారాయణ, రిటైర్డ్ రైల్వే చీఫ్ ట్రైన్ మేనేజర్ శ్రీ లూర్ధు రాజు, బిల్డర్ దొడ్డి రమేష్ , ఆటో ఫైనాన్సర్ ప్రసాద్ తదితరులు కొయ్యన దుర్గారావుకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిత్రులు, శ్రేయోభిలాషులు, ఆప్తులకు దుర్గారావు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న వారి స్నేహితులు విప్పర్తి సుభాష్ చంద్ర బోస్, మొగిలి శ్రీనివాసరావు, నయీమ్, ఘంటసాల వెంకటేశ్వరరావు, సింహాద్రి, గణేష్, రఫీక్, ఇద్రిస్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## 7వ డివిజన్‌లో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

ఫిబ్రవరి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 7వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. రానున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో 7వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎల్పుల మల్లికార్జున్ (మల్లి), గోపగోని సాయి గౌడ్, వై శ్రీనివాస్, పుల్యాల వంశీ, కుందూరు ప్రశాంత్, ఉదయ్ గౌడ్, సర్వర్, తరుణ్, రాకేష్, భాను తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాన,కార్యక్రమం,నిర్వహించిన,కాంటెస్టెడ్,కార్పొరేటర్,సందెల.విజయ్ కుమార్



కాజిపేట్ ఫిబ్రవరి10(ప్రభాత వార్త)

ప్రజానాయకుడు తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా.రాఘవరెడ్డి జన్మదిన సందర్భంగా ఇన్స్పైర్ ఫౌండేషన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన 47వ డివిజన్ కాంటెస్టె డ్,కార్పొరేటర్,స ందెల.విజ య్ కుమార్.

## యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాలి

ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 10

ఆత్మకూర్ మండలంలోని రైతులు తమ పంటల అవసరాలను ముందుగానే అంచనా వేసుకుని యూరియా ఎరువులను బుక్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. యూరియా కొరత తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎరువుల యాప్ ద్వారా బుకింగ్ చేయాలని తెలిపారు.రైతులు తమ ఆధార్ సంఖ్య, పట్టాదారు పాసుబుక్ వివరాలతో సమీపంలోని ఎరువుల దుకాణాల్లో లేదా రైతు వేదికల్లో యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చని అధికారులు వివరించారు. ఈ విధానం ద్వారా అవసరమైన పరిమాణంలోనే యూరియా సరఫరా జరిగి దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు.యాప్ ద్వారా బుకింగ్ చేయడం వల్ల ఎరువుల కొరత సమస్య నివారించడమే కాకుండా అక్రమ నిల్వలను నియంత్రించవచ్చని అధికారులు తెలిపారు. రైతులు యూరియాను సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని, అధిక వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ ఎరువులు, సేంద్రియ ఎరువుల వినియోగంపై వ్యవసాయ అధికారుల సలహా తీసుకోవాలని సూచించారు.మండలంలో యూరియా సరిపడా నిల్వలు అందుబాటులో



ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. యూరియా బుకింగ్‌కు సంబంధించి సందేహాలు ఉన్న రైతులు తమ సమీప వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.రైతుల డిమాండ్‌యాప్ విధానం అమలు చేస్తున్నప్పటికీ, స్మార్ట్ ఫోన్లు లేని రైతులు, చదువు లేని రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆఫ్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. లేకపోతే వ్యవసాయ సీజన్లో పంటలు దెబ్బతిని నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మేడారం జాతరకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ కు 20,24,28,124 కోట్ల భారీ ఆదాయం

ఫిబ్రవరి 10, ప్రభాతవార్త, కన్మకొండ టౌన్

:మేడారం జాతర-2026ను విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజ్, వరంగల్లో విజయోత్సవ సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పి సోలోమన్ ఈడీ/కెఆర్‌జెడ్ , మేడారం జాతర-2026 సందర్భంగా లక్షలాది మంది భక్తులకు సురక్షి తమైన, సజావుగా మరియు నిరంతర రవాణా సౌకర్యాలు అందించినందుకు వరంగల్ రీజియన్‌కు చెందిన ఆల్ డిపో మేనేజర్లు, సూపర్‌వైజర్లు మరియు ఉద్యోగులను హృదయపూర్వకంగా అభినందించారు. భారీ ప్రయాణికుల రద్దీ మధ్య కూడా క్రమశిక్షణతో, సమన్వయంతో విధులు నిర్వహించిన డ్రైవర్లు మరియు ఉద్యోగుల సేవలు ప్రశంసనీయమని తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ రీజియన్ రీజనల్ మేనేజర్ దర్శనం విజయ భాను మాట్లాడుతూ, మేడారంజాతర-2026 సందర్భంగా డిపో వారీగా సాధించిన రవాణా పనితీరు మరియు ఆదాయ వివరాలను వెల్లడించారు.డిపో వారీ పనితీరు ఆదాయం హనుమకొండ డిపో:322 బస్సులు, 3,277 ట్రిప్స్, 3,64,826 కి.మీ., ఆదాయం ..2.82 కోట్లు, 1,16,939 మంది ప్రయాణికులు, జ న్ గా ం డిపో:172 బస్సులు, 1,600 ట్రిప్స్, 2,81,716 కి.మీ., ఆదాయం ..1.81 కోట్లు, 62,423 మంది ప్రయాణికులు, !వరంగల్-1 డిపో:237 బస్సులు, 3,586 ట్రిప్స్, 3,34,096 కి.మీ., ఆదాయం ..2.81 కోట్లు, 1,15,172 మంది ప్రయాణికులు, వరంగల్-2 డిపో:138 బస్సులు, 1,408 ట్రిప్స్, 1,54,880 కి.మీ., ఆదాయం ..1.25 కోట్లు, 51,425 మంది ప్రయాణికులు, మహబూబాబాద్ డిపో:114 బస్సులు, 1,104 ట్రిప్స్, 1,91,006 కి.మీ., ఆదాయం ..0.95 కోట్లు, 36,696 మంది ప్రయాణికులు, నర్సంపేట డిపో:141 బస్సులు, 1,508 ట్రిప్స్, 1,94,682 కి.మీ., ఆదాయం ..1.40 కోట్లు, 60,329 మంది ప్రయాణికులు, పరకాల డిపో:163 బస్సులు, 2,009 ట్రిప్స్, 2,28,416 కి.మీ., ఆదాయం ..1.56 కోట్లు, 68,758 మంది ప్రయాణికులు, తొర్రూరు డిపో:105 బస్సులు, 1,048 ట్రిప్స్, 1,78,179 కి.మీ., ఆదాయం ..1.03 కోట్లు, 39,075 మంది




ప్రయాణికులు, భూపాలపల్లి డిపో:88 బస్సులు, 761 ట్రిప్స్, 1,27,470 కి.మీ., ఆదాయం ..1.10 కోట్లు, 43,571 మంది ప్రయాణికులు ప్రయాణించారని డి విజయభాను తెలియజేశారు. వరంగల్ రీజియన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక రవాణా ఏర్పాట్లు విజయవంతంగా కొనసాగాయి. ఈ కాలంలో మొత్తం 1,711 బస్సులు వినియోగించబడగా, 9,203 బస్ డేస్‌లలో 25,027 ట్రిప్స్ నిర్వహించబడినవి.ఈ సేవల ద్వారా మొత్తం 28,06,155 కిలోమీటర్లు నడిపించబడినవి. ఈ ఆపరేషన్ల ద్వారా సంస్థకు గ్రాండ్ టోటల్ ఆదాయం ..20,24,28,124/ (రూ. 20.24 కోట్లు) గా నమోదైంది. ప్రయాణికుల పరంగా చూస్తే, మొత్తం 12,33,585 మంది ప్రయాణికులు రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. ఇందులో 6,08,686 మంది మహిళ ప్రయాణికులు కాగా, 5,12,399 మంది చెల్లింపు ప్రయాణికులు ఉన్నారు.రీజియన్ మొత్తంగా అన్ని డిపోల సమిష్టి కృషితో మేడారం జాతర-2026 రవాణా ఏర్పాట్లు విజయవంతంగా పూర్తయ్యాయని రీజనల్ మేనేజర్ తెలిపారు. అలాగే, మేడారం జాతర-2026 సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన అధికారులు మరియు ఉద్యోగులకు మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. వారి సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు. భాను కిరణ్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్ , ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 9 డిపోల డిపో మేనేజర్లు, కరీంనగర్ వి అండ్ ఎస్ ఓ రవీందర్, వరంగల్ ఏవో రవీందర్, పిఓ. డి. సైదులు, మరియు 9 డిపోల ట్రాఫిక్ సూపర్వైజర్లు, మెకానిక్ సూపర్వైజర్లు, డిఐలు, సేఫ్టీ వార్డెన్లు సెక్యూరిటీ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల ఖిబతుకమ్మఖి స్థలానికి కబ్జా సెగ

దాతలు ఇస్తుంటే.. దగాకోరులు మింగేస్తున్నారు

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త

)మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ చేసిన స్థలంలోనే అక్రమ రిజిస్ట్రేషన్‌హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు రంగయ్యపల్లి సర్పంచ్ మండల రజిత,గ్రామస్తుల వినతి పత్రం సోమవారం అందించారు. ప్రభుత్వాలు, దాతలు గ్రామాభివృద్ధి కోసం అడుగులు వేస్తుంటే, కొందరు స్వార్థపరులు అక్రమ మార్గాల్లో సామాజిక ఆస్తులను కాజేస్తున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామంలో ఒక గ్రామవాసి ఉదారతతో ఇచ్చిన బతుకమ్మ ఆట స్థలంపై కబ్జాకోరుల కన్ను పడింది. తప్పుడు పత్రాలతో రెవెన్యూ అధికారులను బురిడీ కొట్టించి, గ్రామస్తులందరి ఉమ్మడి కళా అయిన బతుకమ్మ స్థలాన్ని అక్రమంగా పట్టా చేయించుకున్న వైనం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా కలకలం రేపుతోంది.ఉదారతను అడ్డుకుంటున్న అక్రమార్జగ్రామంలోని ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి సరైన స్థలం లేక పడుతున్న ఇబ్బందులను గమనించిన అదే గ్రామానికి చెందిన లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి, ఒక గొప్ప సంకల్పం తీసుకున్నారు. తన సొంత ఖర్చుతో వంగర గ్రామ గౌడ సంఘం వద్ద ఉన్న సర్వే నంబర్ 177/ది పరిధిలోని 30 లక్షల రూపాయల విలువైన 30 గుంటల భూమిని సేకరించారు. ఆ స్థలాన్ని మోడల్ బతుకమ్మ ఘాట్‌గా అభివృద్ధి చేసి గ్రామ పంచాయతీకి అప్పగిస్తానని గ్రామస్తుల సాక్షి గా హామీ ఇచ్చారు. దాత చొరవను గుర్తించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కూడా స్వయంగా రంగయ్యపల్లికి విచ్చేసి ఆ స్థలంలో భూమి పూజ నిర్వహించి, తన వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.అధికారుల కళ్లుగప్పి.. అక్రమ పట్టా!ఇంతటి పవిత్రమైన ఆశయంతో సాగుతున్న ఈ ప్రక్రియలో గ్రామవాసి ఎల్లబోయిన రంగయ్య తండ్రి కొమురయ్య ప్రవేశించాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సదరు సర్వే నంబర్ 177/ది భూమికి సంబంధించి తప్పుడు ధృవపత్రాలు సృష్టించి, రెవెన్యూ రికార్డుల్లో తన పేరును అక్రమంగా చేర్చుకున్నట్లు సమాచారం. ఈ భూమిపై తనకు ఎలాంటి హక్కు లేకపోయినా, అధికారుల అండదండలతో లేదా వారిని తప్పుదోవ పట్టించి పట్టా చేయించుకోవడమే కాకుండా.. ప్రభుత్వం ఇచ్చే రైతుబంధు, రుణమాఫీ వంటి ఫలాలను కూడా చట్టవిరుద్ధంగా పొందుతూ ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్నాడని గ్రామ పంచాయతీ ప్రతినిధులు మండిపడుతున్నారు.



## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల నిర్వహణకు అధికారులు పూర్తి స్థాయిలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మొత్తం 48 వార్డులకు ఎన్నికలు జరుగుతుండగా 193 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఓటర్ల సౌకర్యం కోసం 144 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 835 మంది అధికార, సిబ్బందికి ఎన్నికల విధులు కేటాయించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డీఆర్సీ కేంద్రం ఏర్పాటు చేయగా మంగళవారం మధ్యాహ్నం ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లు ఎన్నికల సామాగ్రితో సహా తరలి వెళ్లారు. డిఆర్సి కేంద్రాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి సందర్శించి అధికార సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. ఎన్నికల అబ్జర్వర్ జి రమేష్ మిర్యాలగూడ డీఎస్సీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల జిల్లా సహాయ అధికారి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డి ఈ వెంకన్న,తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్వో జ్ఞానేశ్వరి, టీఎంసీ బక్కయ్య, రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ బాలు నాయక్, జిల్లా మాస్టర్ ట్రైనర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య యాదవ్ , మతిన్ లు ఉన్నారు

## రేపే మున్సిపల్ పోలింగ్

**యంత్రాంగం అప్రమత్తం**

**!ప్రశాంతంగా, పకడ్బందీగా పోలింగ్ జరగాలి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా, సజావుగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. ఈ నెల 11న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తమైందని తెలిపారు.మంగళవారం చౌటుప్పల్, పోచంపల్లి మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి అందిస్తున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ, భోజన ఏర్పాట్లు, మౌలిక వసతులను స్వయంగా పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు.పోలింగ్ సిబ్బందికి తగిన లైటింగ్, త్రాగునీరు, లంచ్, డిన్నర్ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు సక్రమంగా ఉన్నాయా లేదా సిబ్బంది ముందుగానే పరిశీలించుకోవాలని, అనంతరం ఎస్కార్ట్ వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించాలని సూచించారు.జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సామాగ్రిని పరిశీలించి జాగ్రత్తగా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుండగా, ఈ రోజు రాత్రికల్లా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. ఓటర్లు ఉదయమే పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి అని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.ప్రతి పోలింగ్ స్టేషన్‌లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షి ంచాలని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని అమెరికాకు తాకట్టు పెడుతున్న బీజేపీ సర్కార్

**రామన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

చీకటి వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొని భారత వ్యవసాయరంగాన్ని మోడీ ప్రభుత్వం ట్రంపుకు తాకట్టు పెడుతుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ఆరోపించారు. మంగళవారం సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో అమెరికతో భారత్ వాణిజ్య ఒప్పందాన్ని నిరసిస్తూ స్థానిక సుభాష్ సెంటర్ లో మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యంతర ట్రేడ్ డీల్ మూలంగా ఉత్పత్తులపై డ్యూటీ తగ్గింపు, సోయాబీన్, మొక్కజొన్న రైతులకు గడ్డు కాలమే అని అన్నారు.500 బిలియన్ డాలర్ల వ్యాపారం పేరిట దేశ సార్వాభౌమాత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టె ప్రయత్నం జరుగుతుందని, తక్కువ ధరలకు చమురు ఇస్తున్నా కొనుగోళ్ళను ఆపివేయడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు.దేశంలోకి వచ్చే వస్తువులపై సుంకాలను తగ్గించి భారత కార్మికులు, రైతులు, వ్యవసాయ డీ చేసిన హామీలను తుంగలో తొక్కి దేశ ప్రజలను మోసం చేస్తున్నారని, ఎరువుల మీద సబ్సిడీలు తగ్గించి ధరలు పెంచుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. స్వదేశి జపం చేసే కేంద్ర బీజేపీ ప్రభుత్వం విదేశాలకు మోకరిళ్ళుతుందని, వీటికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.శానగొండ రాము,బడుగు రమేష్,అంబటి సురేందర్ రెడ్డి,నకిరేకంటి సురేష్,గాదె కృష్ణ,తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల క్షేమమే లక్ష్యంగా నిలిచే నాయకుడికి జన్మదిన వేడుకలు

**కాజీపేట్ ఫిబ్రవరి10(ప్రభాత వార్త)**

ప్రముఖ,ప్రజానాయకులు,ప్రజాసేవకు చిరునామాగా నిలిచిన జంగా.రాఘవరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రోజు పెద్ద ఎత్తువీరాభిమానులు,పార్టీకార్యకర్తలు,నాయకులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి,నాయకుడి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం,ప్రజలకు మరింత సేవ చేసే శక్తి ప్రసాదించాలని,ఆకాంక్షి ంచారు.ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ,పేదల పక్షాన నిలిచే నాయకుడిగా జంగా. రాఘవరెడ్డి ప్రత్యేక గుర్తింపుపొందారు.అనంతరం ఆయన పుట్టిన రోజు సందర్భంగా భద్రకాలి అమ్మవారిని,దర్శించుకున్నారు.రాష్ట్ర ప్రజల ్సుభిక్షంగా,సంతోష ంగా,ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి ప్రజాప్ర ్యోజనక రమైన,పాలన



నుకొనసాగించాలని,రాబోయే రోజుల్లో మళ్లీ కాంగ్రెస్,ప్రభుత్వమే అధికారంలోకి రావాలని ఆకాంక్షి ంచారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో సానుకూల,మార్పులు తీసుకువస్తున్నాయని ఈ పాలన మరింత కాలం కొనసాగాలని ఆయన,కోరుకున్నారు.నాయకుడి జన్మదిన వేడుకల్లో స్థానిక నాయకులు,పార్టీప్రతినిధులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంఉత్సాహభరిత,వాతావరణంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## హన్మకొండ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పై ఇసుక మాఫియా దాడి

**హన్మకొండ బ్యూరో,ఫిబ్రవరి 10 : ప్రభాత వార్త.**

.హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం నందనం గ్రామ శివారులోని అకెరు వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ అక్రమ ఇసుక రవాణాపై వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ ఎస్.అంకిత్ కుమార్ కు ఫిర్యాదు చేసినందుకు ఇసుక మాఫియాను నడిపిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బుర్ర రాజకుమార్ తన ప్రైవేట్ గుండాలతో బెదిరిస్తూ దాడికి పాల్పడిన సంఘటన నందనం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం,స్థానిక ఎమ్మెల్యే అండదండలతో,ఐనవోలు ఎస్ఐ కనుసన్నల్లోనే యథేచ్ఛగా ఈ అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. యథేచ్ఛగా అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతున్న మాఫియాపై మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్వాలే) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరికంటి సంజీవ రావు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు,సోషల్ జస్టిస్,ఎంపవర్ మెంట్ ఆఫ్ ఇండియా యూనియన్ మినిస్టర్ డాక్టర్ రాందాస్ అత్వాల్ కు దేశ రాజధాని డిల్లీ లో ఫిర్యాదు చేశారు. దీంతో కేంద్ర మంత్రి అత్వాల్ విచారణకు ఆదేశించారు.కాగా వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ ఎస్.అంకిత్ కుమార్ విచారణ నిమిత్తం సోమవారం ఆకేరు వాగు సందర్శించారు.ఆ సమయంలో స్థానిక ఎస్సై అక్రమ ఇసుక దందా ఏది కొనసాగడం లేదని డీసీపీ అంకిత్ ను తప్పుదోవ పట్టిస్తున్న క్రమంలో హన్మకొండ జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ గజ్జెళ్ళి శ్రీరాములు దగ్గర ఉండి ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతానికి తీసుకెళ్లి చూపించారు.దీంతో ఇసుక మాఫియా నడిపిస్తున్న బుర్ర రాజ్ కుమార్ ఆగ్రహానికి గురై ప్రైవేటు గుండాలతో దారి అడ్డగించి గజ్జెళ్ళి శ్రీరాములు పై దాడికి దిగారు.కాగా పరిస్థితి చివరకు హింసాత్మక దశకు చేరుకుంది.అక్రమ ఇసుక రవాణాకు వ్యతిరేకంగా ప్రశ్నించినందుకు హనుమకొండ జెడ్పీ మాజీ వైస్ చైర్మన్, బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు గజ్జెల్లి శ్రీరాములుపై దాడి జరగడం విచారకరం.అక్రమాలను ప్రశ్నించే వారిపై బెదిరింపులు,దాడులు జరుగుతున్నా సంబంధిత అధికారులు మౌనం వహించడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అక్రమ ఇసుక రవాణాపై తక్షణమే ఉన్నతస్థాయి విచారణ చేపట్టి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీకి చెందిన నలుగురు మాజీ ఎమ్మెల్యేలు తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు,వన్నాల శ్రీరాములు,ఒంటేరు జయపాల్,కొండేటి శ్రీధర్ లు వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ కి పిర్యాదు చేశారు. ఇది ఇలా ఉండగా ఇల్లందు లో చట్టం పనిచేస్తుందా? లేక ఇసుక మాఫియా రాజ్యమేలుతుందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు నందనం గ్రామంలో మార్మోగుతున్నాయి.

## యాదగిరిగుట్టలో న్యాయ విజ్ఞాన సదస్సు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రొహిబిషన్ !! ఎక్సైజ్ శాఖ, యాదాద్రి బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్య నిషేధ చట్టాలు, వాటి చెడు ప్రభావాలపై మంగళవారం యాదగిరిగుట్టలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితాలు శూన్యమవుతాయని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాంటి అలవాట్లు జీవితాన్ని అంధకారంలోకి నెట్టేస్తాయని అన్నారు. మత్తు పదార్థాల నిషేధ చట్టం పగడ్బందీగా అమలవుతోందని, ఈ చట్టంలోని ప్రతి నేరాన్ని తీవ్రమైన నేరంగా పరిగణిస్తారని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మత్తు పానీయాల నిషేధంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.జిల్లా ప్రొహిబిషన్ !! ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ కోసం తమ శాఖ కఠిన చర్యలు చేపడుతోందని తెలిపారు. అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నామని, మత్తు పదార్థాల వినియోగం చాప కింద నీరులా పెరుగుతోందని అన్నారు. వ్యాపారులు వివిధ మార్గాల్లో యువతను మభ్యపెడుతున్నారని, ఈ చట్టం కింద నేరానికి పాల్పడితే బెయిల్ కూడా దొరకడం కష్టమని, కఠిన శిక్షలతో పాటు భారీ జరిమానాలు ఉంటాయని ఉదాహరణలతో వివరించారు.యాదాద్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు శ్రీహరి, పెంట రమేష్, మీడియేషన్ న్యాయవాది యం. రాజిరెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్య నిషేధం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండి దకద్రవ్య నిషేధ చట్టం, శిక్షలు, వాటి అమలు విధానాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థుల చదువు, క్రమశిక్షణకు కళాశాలలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, వారి వ్యక్తిత్వ వికాసానికి తరచూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా మాదకద్రవ్య నిషేధంపై న్యాయమూర్తి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ !! ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాధాకృష్ణ, దీపిక, వేణుకుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జి ఉపేందర్, లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించడం లక్ష్యం

**అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు**

**.మోత్కూర్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త;**

మున్సిపాలిటీలలో ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే జిల్లా యంత్రాంగం యొక్క ప్రధాన లక్ష ్యమని, అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు స్పష్టం చేశారు. మంగళవారం మోత్కూరు మున్సిపాలిటీలో వై జె గార్డెన్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు తరలించాల్సిన ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు పరిశీలించారు. పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్లను సందర్శించారు, బ్యాలెట్ బాక్సుల పనితీరు, ముద్రించిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సిబ్బందికి అందించే స్టేషనరీ కిట్లు ప్రతి ఒక్కటి సరిచూశారు. సామాగ్రి పంపిణీలో గందరగోళం లేకుండా ఉండేందుకు అధికారులు అనుసరిస్తున్న తీరును ఆయన పర్యవేక్షి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన సామాగ్రిని సరిచూసుకుని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ముఖ్యంగా బ్యాలెట్ బాక్సుల సీలింగ్, భద్రత విషయంలో ఏమాత్రం నిరక్ష ్యం వహించకూడదని హెచ్చరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సహాయ అధికారి కే సతీష్ కుమార్, రిటర్నింగ్ అధికారులు తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో బాలాజీ ఎంపీఓ జనార్దన్ రెడ్డి, పి.ఆర్. డి.ఈ.ఇ. మంగోలాల్, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

